**విలేకరులు కావలెను**

'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు, మండలాలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మండల విలేకరులు కావలెను.

**98498 39560**



Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994

Dare to Write... Dare to fight


# వజ్రభారతి

vajrabharathi@gmail.com

ఎడిటర్ : పమ్మి ఏడుకొండలు

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక

సంపుటి : 5 | సంచిక : 117 | ఎడిటర్ : పి.ఏడుకొండలు | వెల : 2 రూపాయిలు | తేదీ: ఆదివారం 26-4-2026 | పేజీలు : 10 | E-mail:vajrabharathi@gmail.com






## సర్కులేటరీ ఆక్వా సిస్టమ్ ద్వారా కొరమీను చేపల పెంపకాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**నరసాపురం: వజ్రభారతి, ఏప్రిల్ 25.:** పశ్చిమ గోదావరి జిల్లాలో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ, ఆదాయ వనరులను విస్తరించేందుకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నరసాపురం లేస్ పార్క్ ఆవరణలో సర్కులేటరీ ఆక్వా సిస్టమ్ ద్వారా కొరమీను చేపల పెంపక మోడల్ యూనిట్‌ను శనివారం ప్రారంభించారు. సెర్ప్ మరియు ఎఫ్‌బిఓ మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌లో కలెక్టర్ స్వయంగా కొరమీను చేపలను ఆర్టిఫిషియల్ నీటి కుంటలో వదిలి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాలుగు నెలల క్రితం లేస్ పార్క్ సందర్శన సందర్భంగా ప్రయోగాత్మకంగా టబ్‌లో వదిలిన కొరమీను సీడ్ ప్రస్తుతం సుమారు అరకేజీ బరువుకు పెరగడం విశేషం. ఈ చేపలను నేడు కృత్రిమ నీటి కుంటలోకి మార్చడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద రూ.3 లక్షల వరకు రుణం 35% సబ్సిడీతో అందుబాటులో ఉందన్నారు. ఈ సర్కులేటరీ ఆక్వా సిస్టమ్ విధానం ద్వారా ఇంటి ఆవరణలో ఖాళీ స్థలాన్ని ఉపయోగించుకుని చేపల పెంపకం చేపట్టవచ్చని తెలిపారు. ఒక సెంటు లేదా రెండు సెంట్ల విస్తీర్ణంలో కూడా ఈ యూనిట్ ఏర్పాటు చేయవచ్చని, సుమారు 50,000 లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం ఉంటే సరిపోతుందని వివరించారు. ఈ విధానంలో 7 నెలల్లోనే చేపల పంట సిద్ధమవుతుందని, అరకేజీ బరువున్న చేపలను నేరుగా కుంటలో వదిలితే సంవత్సరానికి రెండు పంటల ద్వారా రూ.3 లక్షల నుండి రూ.3.5 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.

**ఎన్ఇసిసి సమకూర్చిన ఎగ్ కార్ట్స్ ప్రారంభం**

ఇదే కార్యక్రమంలో నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ద్వారా సమకూర్చిన ఎగ్ కార్ట్స్‌ను కలెక్టర్ ప్రారంభించారు. డిఆర్డిఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులను ఎంపిక చేసి ఈ కార్ట్స్‌ను పూర్తిగా ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఎగ్ కార్ట్ నిర్వహణ ద్వారా మహిళలు మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులు అదనపు ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ దాసిరాజు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, మత్స్యశాఖ ఏడి ఎల్ఎల్ఎన్ రాజు, బొమ్మిడి సునీత, తహసిల్దార్ ఐతం సత్యనారాయణ, లేస్ పార్క్ మేనేజర్ కుసుమ కుమారి, లేస్ పార్క్ ప్రెసిడెంట్ ఎన్. సావిత్రి, డిఆర్డిఏ అధికారులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో నూతన అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రారంభం

### నూతన కోర్టు ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తి... సూరేపల్లినంద



**సంగారెడ్డి జిల్లా వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 25 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతన అదనపు జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, సంగారెడ్డి జిల్లా పరిపాలనా న్యాయమూర్తి సురేపల్లి నంద ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి,అనిల్ కుమార్ జుకంటి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హైకోర్టు న్యాయమూర్తులు సూరేపల్లి నంద, అనిల్ కుమార్ జూకంటి వీరిరువురు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయస్థానాలలో పెండింగ్లో ఉన్న కేసులను సత్వరంగా కేసులు పరిష్కరించడం కోసం అదనపు కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు, గ్రామీణ ప్రాంత ప్రజలకు న్యాయస్థానం ద్వారా సివిల్ క్రిమినల్ కేసులలో ఇరువర్గాలకు న్యాయస్థానాల ద్వారా విచారణ జరిగి బాధితులకు సముచిత న్యాయం చేయడం కోసం అదరపు న్యాయస్థానాలు దోహదపడతాయి అన్నారు, ప్రతి పేదవాడికి సముచిత న్యాయం అందుకోవడం కోసం న్యాయస్థానాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి అన్నారు, అనంతరం... సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర మాట్లాడుతూ... నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో పటాన్ చెర్వు బీడీఎల్ భానూర్ పోలీస్ స్టేషన్‌లకు సంబంధించిన కేసుల విచారణ జరుగుతాయని తెలిపారు. జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి అమిషి జగియన్ ఈ కోర్టుకు ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, జిల్లా ఎస్పీ వారితోష్ పంకజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.సంజీవరెడ్డి, న్యాయమూర్తులు, న్యాయ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు హాజరయ్యారు



# అభివృద్ధిలో ఆదర్శంగా ఆరిమిల్లి వెంకటరత్నం





### ఎమ్మెల్యేగా తనకు స్ఫూర్తిగా నిలిచిన వెంకటరత్నం
### తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి
### వేల్పూరులో ఆరిమిల్లి వెంకటరత్నం 11వ వర్ధంతి

**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 25:** తణుకు మండలం వేల్పూరు గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన ఘనత మాజీ సర్పంచి, మాజీ ఎంపీపీ ఆరిమిల్లి వెంకటరత్నంకు దక్కుతుంది అని ఎమ్మెల్యే రాధాకృష్ణ అన్నారు. అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. స్వర్గీయ ఆరిమిల్లి వెంకటరత్నం 11వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం తణుకు మండలం వేల్పూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరత్నం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ ఆరిమిల్లి వెంకటరత్నం స్ఫూర్తి తాను ఎమ్మెల్యేగా చేస్తున్న అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. 70, 80వ దశకంలో వేల్పూరు గ్రామాన్ని ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారని కొనియాడారు. ఆనాడు రైతులకు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడిన ఆయన కులమతాలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత స్వర్గీయ నందమూరి తారక రామారావు నాయకత్వంలో వేల్పూరు గ్రామాన్ని ఆరిమిల్లి వెంకటరత్నం అభివృద్ధిలో మరింత పరుగులు పెట్టించారని చెప్పారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా గ్రామీణ క్రాంతి పథకం ద్వారా ఎస్సీ కాలనీను మోడల్ కాలనీగా అభివృద్ధి చేశారని అన్నారు. తణుకు మండల పరిషత్ అధ్యక్షులుగా గ్రామంలో శాశ్వత సమస్యలకు పరిష్కారం చూపారని పేర్కొన్నారు. కేవలం అభివృద్ధిలోనే కాకుండా తెలుగుదేశం పార్టీలో సైతం కీలక బాధ్యతలు చేపట్టి పార్టీ అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. వెంకటరత్నం ఆశయాలకు అనుగుణంగా భవిష్యత్తులో తణుకు నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతానని ఎమ్మెల్యే రాధాకృష్ణ హామీ ఇచ్చారు. అనంతరం మూడు పుష్ కార్ట్స్ అందజేసే స్థానికంగా పెద్దలకు మామిడి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

### దేగాం లో మహిళ సమైక్యభవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
### రాష్ట్రములోనే మొదటి సారిగా భవన నిర్మాణమై ప్రారంభం
### సర్పంచ్ సుష్మరెడ్డి పని తీరు పట్ల అభినందన



**నిర్మల్ వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 25 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా దేగాం గ్రామ మహిళా సంఘ భవన ప్రారంభోత్సవానికి హాజరైన ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ మహిళల్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. భైంసా మండలం లోని దేగాం గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన గ్రామ మహిళ సంఘభవనాన్ని ప్రారంభించిన సందర్భంగా అయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వ వాటా 10 శాతం నిధుల తో సంఘ భవనాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. భైంసా మండలానికి 40 కి పైగా భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చే యడం జరిగిందన్నారు. రాష్టంలోనే మొదటి సారిగా భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించినందుకు సర్పంచ్ సుష్మరెడ్డి,అధికారుల పని తీరును అయన అభినందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలు విన్నవించడంతో దశల వారిగా గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు. సిరాల ప్రాజెక్ట్ ద్వారా దేగాం ఆయకట్టుకు సాగునీరు అందించాలని కోరగా, కొన్ని చోట్ల మచ్కల్ సమీపంలో కాలువను తవ్వేశారని 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి కాలువను పూర్తి స్థాయిలో నిర్మించి సాగునీటిని



అందిస్తామన్నారు. ముధోల్ నియోజకవర్గం అభివృద్యే ధ్యేయంగా తాను ముందుకు సాగుతున్నాని, 28 ప్యాకేజి పూర్తి అయితే నియోజకవర్గం సస్యశామలం అవుతుందన్నారు. అదే విధంగా భూగర్భజాలలను పెంచేందుకు ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి సూచించారు. అనంతరం సర్పంచ్ సిరం సుష్మ రెడ్డి మాట్లాడుతూ తాను ఒక సామాన్య మహిళ నుండి సర్పంచ్ గా కావడం లో గ్రామస్తుల ఎమ్మెల్యే సహకారం ఎంతో ఉందన్నారు. గ్రామ అభివృద్ధికి దశల వారిగా నిధులు ఇస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పారు.. ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు, మహిళా సంఘసభ్యులు స్వాగతించి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ఆయా గ్రామల సర్పంచ్ లు పాల్గొన్నారు.




**విలేకరులు కావలెను**

'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు, మండలాలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మండల విలేకరులు కావలెను.

**98498 39560**



Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994

Dare to Write... Dare to fight


# వజ్రభారతి

vajrabharathi@gmail.com

ఎడిటర్ : **పమ్మి ఏడుకొండలు**

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక








సంపుటి : 5 సంచిక : 117 ఎడిటర్ : పి.ఏడుకొండలు వెల : 2 రూపాయిలు తేదీ: ఆదివారం 26-4-2026 పేజీలు : 10 E-mail:vajrabharathi@gmail.com




## కేసీఆర్ ఇప్పుడు మనిషి కాదు..

- ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆయన రారు: కవిత నిప్పులు
- టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సేన) పార్టీని ప్రకటించిన కవిత
- తెలంగాణ ఆత్మను బీఆర్ఎస్ కోల్పోయిందని ఎద్దేవా
- కేసీఆర్ ఒక మర మనిషి అంటూ ఘాటు వ్యాఖ్యలు
- తెలంగాణ ఆత్మను కాపాడేందుకే కొత్త పార్టీ అని వెల్లడి

తెలంగాణ రాజకీయ యవనికపై ఒక భారీ విస్ఫోటనం సంభవించింది. బీఆర్ఎస్ పార్టీకి కొంత కాలం క్రితం రాజీనామా చేసిన కల్వకుంట్ల కవిత, తెలంగాణ రాజకీయాల్లో తన ప్రయాణాన్ని అధికారికంగా ప్రారంభించారు. తన తండ్రి కేసీఆర్ పైనే తిరుగుబాటు జెండా ఎగురవేసి సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ వేదికగా జనసముద్రం సాక్షిగా ఆమె తన కొత్త పార్టీ 'తెలంగాణ రాష్ట్ర సేన' (టీ౩రా) పేరును ప్రకటించి, రాజకీయ వర్గాలను ఆశ్చర్యంలో ముంచెత్తారు.

2లో



## మే 9న తెలంగాణకు ప్రధాని మోడీ..

2లో

- పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాట్లు
- అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు
- బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం పెంచే పర్యటన

## 'హెచ్1బీ' కష్టాలు


**మూడేళ్ల నిషేధం విధించాలంటూ అమెరికా కాంగ్రెస్‌లో బిల్లు**

న్యూఢిల్లీ: అమెరికాలో స్థిరపడాలనే భారతీయ టెక్నాలజీ నిపుణుల ఆశలపై నీళ్లు చల్లేలా అగ్రరాజ్యం కీలక అడుగులు వేస్తోంది. వీసా వ్యవస్థ ప్రక్షాళన పేరుతో నూతన హెచ్1బీ వీసాల జారీపై




## నాకు మరో అవకాశం దక్కడం నా అదృష్టం

- ముంబైలో 'బెస్ట్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్-2025' అవార్డు అందుకున్న సీఎం చంద్రబాబు
- సైబరాబాద్ తర్వాత అమరావతి రూపంలో మరో నగరాన్ని నిర్మించే అవకాశం దక్కిందని వెల్లడి
- హైదరాబాద్‌ను మించిన నగరంగా, ఫ్యూచర్ సిటీగా అమరావతిని తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ
- మోదీ ఒక రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్ అని ప్రశంస
- గ్రీన్ ఎనర్జీ, ఏఐ, జనాభా నిర్వహణ వంటి భవిష్యత్ ప్రణాళికలను వివరించిన చంద్రబాబు



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైబరాబాద్‌ను నిర్మించి దేశానికి ఒక టెక్నాలజీ రాజధానిని అందించిన తనకు, రాష్ట్ర విభజన అనంతరం అమరావతి రూపంలో మరో నగరాన్ని నిర్మించే అద్భుతమైన అవకాశం దక్కిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇది తన అదృష్టంగా భావిస్తున్నానని, అమరావతిని కేవలం ఒక రాజధానిగా కాకుండా, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచే 'ఫ్యూచర్ సిటీ'గా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ముంబైలో ప్రతిష్ఠాత్మక 'ఎకనమిక్ టైమ్స్' సంస్థ నిర్వహించిన ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో చంద్రబాబు పాల్గొన్నారు.

2లో

## సోమనాథ్ ఛటర్జీలా ఉంటారా? కర్ణుడిలా మిగిలిపోతారా?..

- మోషేన్ రాజుకు అశోక్ బాబు సూటి ప్రశ్న
- చైర్మన్ రాజకీయ దురుద్దేశంతో వ్యవహరిస్తున్నారన్న అశోక్ బాబు
- జరిమానా ఎదుర్కొన్న తొలి చైర్మన్‌గా మోషేన్ రాజు నిలిచారని విమర్శ
- చైర్మన్ పదవి ధర్మాన్ని సోమనాథ్ ఛటర్జీలా కాపాడాలి కానీ, కర్ణుడిలా మిగిలిపోవద్దని హితవు
- వైసీపీకి విధేయత చూపాలనుకుంటే పదవికి రాజీనామా చేయాలని సూచన
- రాజీనామాకు కారణాలు సహేతుకంగా లేవంటూ తిరస్కరించడం చట్ట విరుద్ధమని వెల్లడి



## తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు..

- 13 మందికి స్థానచలనం హైదరాబాద్ కలెక్టర్‌గా ఉన్న హరిచందన బదిలీ
- ఢిల్లీ తెలంగాణ భవన్ స్పెషల్ ఆఫీసర్‌గా సంజయ్ కుమార్
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు మారిన దాన కిషోర్
- ఖమ్మం, నిర్మల్, సంగారెడ్డి కలెక్టర్లకు స్థానచలనం

2లో

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పరిపాలనలో కీలక మార్పులు చేపట్టింది. ఈ మేరకు భారీ స్థాయిలో 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న దాసరి హరిచందన సహా పలువురు సీనియర్ అధికారులు, జిల్లా కలెక్టర్లకు కొత్త బాధ్యతలు అప్పగించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు గవర్నర్ పేరుతో ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ కుమార్ (1995 బ్యాచ్)ను ఢిల్లీలోని తెలంగాణ భవన్ స్పెషల్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. కార్మిక, ఉపాధి కల్పన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఎం. దాన కిషోర్ (1996 బ్యాచ్)ను సంజయ్ కుమార్ స్థానంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ప్రత్యేక ప్రధాన



## ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్..

- మంత్రి పదవిపై కోదండరాం ఏమన్నారంటే..!
- కోదండరాం, అజారుద్దీన్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలకు గవర్నర్ ఆమోదం
- తనకు మంత్రి పదవిపై ఆశ లేదన్న కోదండరాం
- ప్రజా ప్రయోజనాలే తనకు ముఖ్యమని వ్యాఖ్య

# మళ్లీ మొదటికి!

- వెనుతిరిగిన ఇరాన్... ముందుకు రాని అమెరికా
- డిమాండ్ల చిట్టాను పాక్‌కు ఇచ్చేసి ఒమన్‌కు పయనమైన ఇరాన్ మంత్రి
- పరోక్ష చర్చలకు ఆసక్తి చూపని ట్రంప్
- పాక్‌కు తన బృందాన్ని పంపబోమని వెల్లడి
- రెండో దఫా ప్రత్యక్ష చర్చలపై వీడని పీటముడి

ఇస్లామాబాద్/వాషింగ్టన్/దుబాయ్: పశ్చిమాసియాలో హోర్ముజ్ దిగ్బంధం ఏ స్థాయిలో కొనసాగుతోందో పాకిస్తాన్ వేదికగా రెండో దఫా ప్రత్యక్ష చర్చలపై ప్రతిష్టంభన అదే స్థాయిలో కొనసాగుతోంది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఒకడుగు ముందుకేసి పాకిస్తాన్‌కు స్వయంగా విచ్చేసి ఆ దేశ ప్రధాని, ఆర్మీ చీఫ్‌లతో చర్చిస్తున్న వేళ సంతోషం వ్యక్తంచేసిన

2లో





## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అంగీకరించాం

- రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు కార్మికులతో చర్చలు జరిపామని వెల్లడి
- కార్మిక సంఘాల ఎన్నికలు, 11 శాతం పీఆర్సీ ప్రకటనకు అంగీకరించినట్లు వెల్లడి
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్న మంత్రి

## గుమ్మడిదల లో రాజకీయ హీట్ ..
## కాంగ్రెస్ ప్రెస్ మీట్ లో సంచలన సవాల్

### గోవర్ధన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్ విసిరిన కౌన్సిలర్ నరేందర్ రెడ్డి
### నేను రాజీనామా చేస్తా నువ్వు ధైర్యం ఉంటే సిద్ధమా
### మాటలు కాదు గెలుపు చూపించు
### రాష్ట్ర నాయకుడివా ఆధారాలు చూపించు



**గుమ్మడిదల వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 25 రాష్ట్ర బ్యూరో డాక్టర్ ఏర్పుల శ్రీనివాస్):** గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోజరిగిన కాంగ్రెస్ పార్టీ ప్రెస్ మీట్ రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. 13వ వార్డు కౌన్సిలర్ మూడుచింతల నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నేతగా చెప్పుకునే చీమ్ముల గోవర్ధన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తూ నేరుగా సవాల్ విసిరారు.నేను రాజీనామా చేస్తా... నువ్వు ధైర్యం ఉంటే సిద్ధమా నరేందర్ రెడ్డి స్పష్టం చేస్తూ, సోమవారం రోజున తాను 13వ వార్డు కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. అదే సమయంలో గోవర్ధన్ రెడ్డి తన సతీమణిని 1వ వార్డు కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయించి మళ్లీ ప్రజల తీర్పును ఎదుర్కొనేలా చేయాలని సవాల్ విసిరారు.

**"మాటలు కాదు... గెలుపు చూపించు**

గత ఎన్నికలను ప్రస్తావించిన నరేందర్ రెడ్డి, "13వ వార్డులో ఎవరినైనా పెట్టి గెలిపిస్తా అన్నావు మరి బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన వాసుదేవ రెడ్డిని ఎందుకు గెలిపించలేకపోయావ్‌అంటూ నిలదీశారు. ప్రజల మద్దతు లేకుండా పెద్ద పెద్ద మాటలు మాట్లాడటం సరికాదని అన్నారు.రాష్ట్ర నాయకుడివా? ఆధారాలు చూపించు గోవర్ధన్ రెడ్డి తనను రాష్ట్ర నాయకుడిగా చెప్పుకుంటున్నారని, అలాంటి హోదాకు సంబంధించిన అధికారిక ఆధారాలు ఉంటే ప్రజలకు చూపించాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత విమర్శలపై కౌంటర్ వ్యక్తిగత ఆరోపణలపై స్పందిస్తూ, "మీరు సంస్కారం పాటించాలి... గౌరవం ఇవ్వడం, తీసుకోవడం నాకు తెలుసు. నేను కూడా అదే రీతిలో మాట్లాడితే మీకు నాకూ తేడా ఉండదు" అంటూ కౌంటర్ ఇచ్చారు. మా నాయకుడు మచ్చలేని వ్యక్తి

ఈ సందర్భంగా తమ నాయకుడు కాటా శ్రీనివాస్ గౌడ్‌ను నరేందర్ రెడ్డి ప్రశంసిస్తూ, ఆయనపై విమర్శలు చేసే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని స్పష్టం చేశారు.గుమ్మడిదలలో రాజకీయ వేడి పెరిగింది ఈ ప్రెస్ మీట్‌తో గుమ్మడిదలలో కాంగ్రెస్–బీఆర్ఎస్ మధ్య రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. నాయకుల మధ్య సవాళ్లు, విమర్శలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, గుమ్మడిదలు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు..

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ కుమార్ (1995 బ్యాచ్)ను ఢిల్లీలోని తెలంగాణ భవన్ స్పెషల్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. కార్మిక, ఉపాధి కల్పన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఎం. దాన కిషోర్ (1996 బ్యాచ్)ను సంజయ్ కుమార్ స్థానంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిశోర్ పూర్తి అదనపు బాధ్యతల్లో కొనసాగుతారు. ఈ బదిలీల్లో హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన (2010 బ్యాచ్) బదిలీ ప్రధానంగా నిలిచింది. ఆమెను కార్మిక, ఉపాధి కల్పన శాఖ కార్యదర్శిగా నియమించారు. దీంతో పాటు రెవెన్యూ (విపత్తుల నిర్వహణ) శాఖ కార్యదర్శిగా కూడా ఆమెకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. మరోవైపు ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి (2018 బ్యాచ్)ని ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీగా బదిలీ చేసి, గనులు మరియు భూగర్భ వనరుల శాఖ డైరెక్టర్‌గా, తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (౧+వీణజ) వీసీ & ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు ఇచ్చారు. సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రవీణ్య (2016 బ్యాచ్)ను రవాణా, రోడ్లు భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీగా, నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ (2018 బ్యాచ్)ను ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, ఇంటర్ బోర్డు సెక్రటరీగా నియమించారు. ఇతర ముఖ్యమైన బదిలీలలో, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ జెండాగే హనుమంత్ కొండిబ (2016 బ్యాచ్)ను ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈఓగా బదిలీ చేశారు. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఉన్న కృష్ణ ఆదిత్య (2014 బ్యాచ్)ను పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించారు. గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.ఎం. సంతోష్ (2017 బ్యాచ్)ను అదే శాఖ స్పెషల్ సెక్రటరీగా నియమించి, డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతల్లో కొనసాగేలా ఆదేశించారు. ఈ మార్పులతో పరిపాలనను మరింత గాడిలో పెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మిగిలిన అధికారులకు కూడా వివిధ శాఖల్లో కీలక బాధ్యతలు అప్పగించారు.

## కేసీఆర్ ఇప్పుడు మనిషి కాదు..

ఈ బహిరంగ సభలో బీఆర్ఎస్ ను కవిత పూర్తిగా టార్గెట్ చేశారు. కేసీఆర్ నేతృత్వంలోని ఉద్యమ రథం దారితప్పిందని, సామాజిక తెలంగాణ రథచక్రం ఎక్కడో విరిగి ముక్కలైందని ఆమె ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చి 12 ఏళ్లయినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి కేసీఆర్ ను ఉద్దేశించి కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు.. "కేసీఆర్ గారు ఇప్పుడు మన మనిషి కాదు.. ఆయనో మరమనిషి. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆయన బయటకు రారు. తెలంగాణ ఆత్మను బీఆర్ఎస్ పూర్తిగా కోల్పోయింది" అని కవిత అన్నారు. ప్రజలకు ఏ చిన్ని కష్టం వచ్చినా ఆనాటి కేసీఆర్ బయటకు వచ్చేవారని... ఈనాటి కేసీఆర్ ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో చేనేత కార్మికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న సమయంలో వారి కోసం కేసీఆర్ జోలె పట్టిన సందర్భాన్ని కవిత ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేసీఆర్ లో మార్పు వస్తుందేమోనని తాను చాలా కాలంగా ఎదురు చూశానని... ఆయనలో మార్పు రాకపోగా, తననే పార్టీ నుంచి సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆత్మను కాపాడేందుకే తాను కొత్త పార్టీ పెట్టానని చెప్పారు.

# ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ మాసాని వెంకటరాములు

### అంత్యక్రియల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్
### వెంకటరాములు కుటుంబానికి జిల్లా పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన జిల్లా ఎస్పీ

**సంగారెడ్డి జిల్లా వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 25 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ మాసాని వెంకటరాములు అంత్యక్రియలకు నారాయణఖేడ్ పట్టణంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ హాజరై, వెంకటరాములు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వెంకటరాములకు రావలసిన అన్ని రకాల ప్రయోజనాలు (బెనిఫిట్స్) సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ పారితోష్ పంకజ్ మాట్లాడుతూ, జహీరాబాద్ రూరల్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మాసాని వెంకటరాములు తేది 23.04.2026న నారాయణఖేడ్ నుండి జహీరాబాద్ రూరల్ పోలీసు స్టేషన్‌కు బైక్‌పై వెళ్తుండగా, ఉదయం సుమారు 10:30 గంటల



సమయంలో న్యాల్కల్ మండలం, చాల్కి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం కొండాపూర్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ నిన్న రాత్రి ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారి వెంట జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, జహీరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం, జహీరాబాద్ రూరల్ ఎస్ఐ కాశీనాథ్, నారాయణఖేడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.








## 'హెచ్1బీ' కష్టాలు

మూడేళ్ల పాటు నిషేధం విధించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు అమెరికా చట్టసభలో ప్రవేశపెట్టిన 'హెచ్1బీ అబ్యూజ్ యాక్ట్2026'ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు చెందిన రిపబ్లికన్ పార్టీ సభ్యుడు ఎలీ క్రేన్ 'హెచ్1బీ వీసా అబ్యూజ్ యాక్ట్2026'బిల్లును అమెరికా చట్టసభ(కాంగ్రెస్)లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు మరో ఏడుగురు రిపబ్లికన్ చట్టసభ సభ్యులు బ్రియన్ బాబిన్, బ్రాండన్ గిల్, వెస్లీ హంట్, కీత్ సెల్ఫ్, ఆండీ ఓగ్లెస్, పాల్ గోసర్, టామ్ మెక్‌క్లింటాక్ మద్దతుగా నిలిచారు. సహ ప్రాయోజకులుగా(కోస్పాన్సర్లుగా) సంతకాలు చేశారు. హెచ్1బీ వీసా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి, స్థానిక అమెరికన్ల ఉద్యోగాలను పరిరక్షించడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని ప్రతిపాదకులు చెబుతున్నారు. అమెరికన్ల స్థానంలో తక్కువ వేతనాలకు పని చేసే విదేశీ ఉద్యోగులను నియమించుకోవడానికి కార్పొరేట్ సంస్థలు హెచ్1బీ వీసా వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నాయని వారు ఆరోపిస్తున్నారు. 'అమెరికన్లకు ఉద్యోగం ఇచ్చే అవకాశం ఉంటే, వారినే నియమించుకోవాలి'అని డిమాండ్ చేస్తున్నారు. విదేశీయులకు ఉద్యోగాలు ఇవ్వడాన్ని అరికట్టేందుకు మూడేళ్ల పాటు హెచ్1బీ వీసాల జారీని పూర్తిగా నిలిపివేసి, ఆ తర్వాత కఠిన నిబంధనలు అమలు చేయాలని బిల్లులో ప్రతిపాదించారు. ఈ నిబంధనల ద్వారా అమెరికా పౌరులకు ఉద్యోగాల్లో మొదటి ప్రాధాన్యత దక్కేలా చేయడమే బిల్లు లక్ష్యమని చట్టసభ సభ్యుడు ఎలీ క్రేన్ స్పష్టం చేశారు.

**హెచ్1బీకి కొత్త నిబంధనలు**

- ప్రతిఏటా జారీ చేసే 65,000 హెచ్1బీ వీసాల పరిమితిని ఏకంగా 25 వేలకు తగ్గించడం.
- వీసా దక్కించుకునే విదేశీ నిపుణుల కనీస వార్షిక వేతనం 2 లక్షల డాలర్లుగా ఉండాలి.
- ప్రస్తుతం అమల్లో ఉన్న లాటరీ విధానాన్ని రద్దు చేసి, ఎక్కువ వేతనం ఇచ్చే ఉద్యోగాల ఆధారంగా(వేజ్‌బేస్డ్) ఎంపిక ప్రక్రియ చేపట్టాలి.
- హెచ్1బీ వీసాదారులు తమ కుటుంబ సభ్యులను (డిపెండెంట్లు) అమెరికాకు తీసుకురావడాన్ని నిషేధించాలి.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అంగీకరించాం

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం సహా పలు డిమాండ్లకు తమ ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు , అధికార ప్రతినిధులతో ఆయన వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు కార్మికులతో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి చిరకాల స్వప్నమైన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మిక సంఘాల ఎన్నికలు, 11 శాతం పీఆర్సీ ప్రకటన పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ప్రభుత్వం డిమాండ్లకు అంగీకరించడంతో కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై మంత్రుల బృందం సుమారు 15 గంటలు చర్చించి వారి సమస్యలను పరిష్కరించి, సమ్మెను విరమింపజేశారని అన్నారు. ఆర్టీసీ కార్మికుల అంశాలపై ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కేడర్ సంబరాలు నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించిందని అన్నారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల ఎన్నికల నిర్వహణ, ఉద్యోగులకు 11 శాతం పీఆర్సీ ప్రకటనతో పాటు మిగిలిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో కార్మికులు 55 రోజుల పాటు సమ్మె చేస్తే గత ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ఆ రోజు సమ్మె సమయంలో 30 మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వానికి శత్రుత్వం ఉండదని, వారు కూడా కుటుంబ సభ్యులే అన్నారు. ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ వ్యవహరించిన తీరు సరికాదని అన్నారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ శవరాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

## ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్..

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రొఫెసర్ కోదండరాం, టీమిండియా మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్‌ల అభ్యర్థిత్వాలను రాష్ట్ర గవర్నర్ ఆమోదించారు. దీనికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ కూడా మరికొద్ది సేపట్లో విడుదల కానుంది. ఎమ్మెల్సీగా నియామకం ఖరారైన అనంతరం కోదండరాం మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవిపై ఎలాంటి ఆశ లేదని, ప్రజా సమస్యలపై గొంతు వినిపించేందుకే ఎమ్మెల్సీ బాధ్యతను స్వీకరిస్తున్నట్లు స్పష్టం చేశారు. వ్యక్తిగత లాభం కంటే ప్రజా ప్రయోజనాలే తనకు ముఖ్యమని స్పష్టం చేశారు. మరోవైపు, ఇప్పటికే మంత్రిగా కొనసాగుతున్న అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ సీటు ఖరారు కావడంతో పెద్ద ఊరట లభించింది.

# నాకు మరో అవకాశం దక్కడం నా అదృష్టం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా 'బెస్ట్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్–2025' అవార్డును ఆయన అందుకున్నారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, సంస్కరణలు, అభివృద్ధి, సంక్షేమంపై తన దార్శనికతను ఆవిష్కరించారు. "రాష్ట్ర విభజన తర్వాత నాకు అమరావతి రాజధాని నిర్మాణం ద్వారా మరో నగరాన్ని నిర్మించే అవకాశం వచ్చింది. గతంలో సైబరాబాద్ నిర్మాణంతో దేశానికి ఒక టెక్నాలజీ క్యాపిటల్‌ను ఇవ్వగలిగాం. ఇప్పుడు అమరావతిని అంతకుమించి తీర్చిదిద్దాలన్నదే నా లక్ష్యం. ఇది కేవలం ఇటుకలు, కాంక్రీటుతో కట్టే నగరం కాదు. గ్రీన్, బ్లూ సిటీగా, నెట్–జీరో కార్బన్ కాన్సెప్టుతో పర్యావరణ హితంగా నిర్మిస్తున్నాం. హైదరాబాద్ కంటే మెరుగైన, అన్ని హంగులున్న 'హైదరాబాద్ ప్లస్' నగరంగా అమరావతి చరిత్రలో నిలిచిపోతుంది" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. నాలున్నర దశాబ్దాల తన రాజకీయ జీవితంలో సంస్కరణలకు ముందు, తర్వాత భారతదేశాన్ని క్షుణ్ణంగా చూశానని చంద్రబాబు తెలిపారు. "సంపద సృష్టికి సంస్కరణలే పునాది. సంస్కరణలు అమలు చేస్తేనే అభివృద్ధి సాధ్యం, ఆ అభివృద్ధి ఫలాలను సంక్షేమ రూపంలో ప్రజలకు అందించగలం. 1990లలో వచ్చిన ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విజన్ 2020 అమలు చేశాం. దాని ఫలాలనే హైదరాబాద్ ఇప్పుడు అనుభవిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పుడు '2047 వికసిత్ భారత్' లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండాలన్నదే నా ఆకాంక్ష. ప్రధాని మోదీ ఒక అత్యుత్తమ రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్. ఆయన నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది" అని చంద్రబాబు ప్రశంసించారు. భవిష్యత్తు గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)దేనని చంద్రబాబు అన్నారు. "గతంలో విద్యుత్ సంస్కరణలతో మిగులు విద్యుత్ సాధించాం. ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ, బ్యాటరీ స్టోరేజ్, గ్రీన్ అమ్మోనియా వంటి రంగాలపై దృష్టి పెట్టాం. ప్రధాని 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యం పెడితే, అందులో ఏపీ 160 గిగావాట్ల ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే 90 గిగావాట్ల దిశగా అడుగులు వేశాం. త్వరలోనే విద్యుత్‌ను ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతాం," అని తెలిపారు. ఏఐ టెక్నాలజీని పాలనలో భాగం చేస్తూ ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్ వంటి సేవలు అందిస్తున్నామన్నారు. విశాఖలో గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుందని, ఈ నెల 28న దానికి శంకుస్థాపన చేయబోతున్నామని వెల్లడించారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు కూడా చేరాలని చంద్రబాబు అన్నారు. "మన సమాజం కేవలం మిలియనీర్లు, బిలియనీర్ల కోసం మాత్రమే కాదు, సామాన్యులది కూడా. అందుకే 'పీ4' (ప్రజలు, పేదలు, భాగస్వామ్యం, ప్రగతి) కార్యక్రమాన్ని రూపొందించాం. సమాజంలో 10 శాతం ఉన్న ధనవంతులు, 20 శాతం ఉన్న పేదలను ఆదుకునేలా 'ఎంబీకే 10–20' ఫార్ములాను తీసుకొచ్చాం. సంపన్నులు మార్గదర్శకులుగా మారి పేదలను చేయూతనివ్వాలి," అని ఆయన పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై మాట్లాడుతూ, మహిళలు సంకల్పిస్తే ఈ బిల్లు తప్పకుండా అమలవుతుందని, దీనికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

# సీపీఎఫ్ ఇండియా సామాజిక బాధ్యత కార్యక్రమాలు ఘన విజయం

## పెరవరం, సిరిపురం గ్రామాల్లో ఆరోగ్యం--విద్యాభివృద్ధికి ఊతం






**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,ఏప్రిల్,25:-** ప్రత్తిపాడు నియోజకవర్గంలో సీపీఎఫ్ ఇండియా సంస్థ ఆధ్వర్యం లో నిర్వహించిన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. యేలేశ్వరం, పెరవరం, సిరిపురం గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం, విద్య మరియు మౌలిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, కూటమి ప్రతినిధులు, పి నాలుగు బృంద సభ్యులు, సీపీఎఫ్ ఉద్యోగులు పాల్గొన్నారు. యేలేశ్వరం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రానికి అరవై కిలోవాట్ సామర్థ్యం గల జనరేటర్‌ను షెడ్‌తో సహా అందజేశారు. దీని ద్వారా నిరంతర విద్యుత్ సరఫరా కలిగి వైద్య సేవలు మెరుగుపడనున్నాయి. పెరవరం గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో శుద్ధమైన తాగునీటి కోసం ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో పాటు గ్రిల్స్ మరియు ఇతర మౌలిక వసతులు అభివృద్ధి చేశారు. దీని వల్ల విద్యార్థులకు శుభ్రమైన నీరు, మెరుగైన వాతావరణం లభిస్తుంది. సిరిపురం గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో కూడా ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేసి, మరుగుదొడ్లను పునరుద్ధరించారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ఈ చర్యలు దోహదపడనున్నాయి. ఈ కార్యక్రమంలో సీపీఎఫ్ ఇండియా సంస్థ ప్రతినిధులు సుఫాట్, సురసాక్, పిప్పాక్, సరవుత్, ఓపాస్, రంగ్‌రోట్, నంథివా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ మాట్లాడుతూ, సీపీఎఫ్ ఇండియా సంస్థ చేపట్టిన సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధికి సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. కూటమి నాయకులు దనేకుల వీరభద్రం, వనం మంగా శ్రీనివాస్, సంఘన ప్రపోజి, దొడ్డి శ్రీనివాస్, సాగి రమణ, సాల వీరబాబు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు భవాని తదితరులు పాల్గొన్నారు. సీపీఎఫ్ ఇండియా సంస్థ సమాజాభివృద్ధి, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో తన కట్టుబాటును మరోసారి చాటుకుంది.



## ఏపీ గ్రామీణ బ్యాంక్ దేవస్థానానికి సుమారు రూ. 17 లక్షలు విలువైన ప్రసాదం వాహనం బహుకరణ

**శంఖవరం వజ్రభారతి ప్రతినిధి.ముఖే.వీరబాబు ఏప్రిల్ :- 25 :** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఎ కొత్తపల్లి శాఖ ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం దేవస్థానానికి సుమారు రూ.17 లక్షలు విలువైన ప్రసాదం రథాన్ని బహుకరించారు ఈ వాహనాన్ని జనసేన కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు ) దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎన్. సూర్య చక్రధర్ రావు చైర్మన్ ఐ.వి రోహిత్ సమక్షంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపులు సత్యప్రభ రాజా ప్రారంభోత్సవం చేశారు గ్రామీణ బ్యాంక్ వారిని ఈ సందర్భంగా ప్రశంసించారు ఈ వాహనం ద్వారా రత్నగిరిపై ప్రసాదం తయారీ కేంద్రం నుండి ప్రసాదం ప్యాకెట్లను కొండపైన కొండ దిగువున గల దేవస్థానం ప్రసాదం విక్రయ కేంద్రాలకు తరలిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రసాదం విభాగం అధికారులు రామకృష్ణ చిక్కాల సాయి బాబా తదితర అధికారులు పాల్గొన్నారు

## చెరువు ఇలా ఉంటే భద్రమేనా?



**తుగ్గలి ఏప్రిల్ 25 (వజ్ర భారతి న్యూస్):** తుగ్గలి మండల కేంద్రంలోని చెరువు కట్ట పరిస్థితి దయనీయంగా మారింది. వాటిని గురించి పట్టించుకొనే వారు లేక ఆనవాళ్లు కోల్పోతున్నాయి. చెరువు కట్టలపై కంప చెట్లు, పిచ్చి మొక్కలు విచ్చలవిడిగా పెరిగిపోయి వాటి భద్రత దెబ్బతింటోంది. వీటి బాగోగులు గురించి పట్టించుకొనే అధికారులు కరువయ్యారు. రైతులు పొలాలకు వెళ్లాలంటే ఈ చెరువు కట్ట మీదనే వెళ్లాలి. కంప చెట్లు పెరిగి ఇబ్బందికరంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇప్పటికైనా చెరువు కట్టకి ఇరువైపులా కంప చెట్లను తొలగించాలని రైతులు కోరారు.

## జిల్లాలో ప్రభుత్వ భూములు, చెరువు భూములపై వున్న ఆక్రమణలను తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

### జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి.



**భీమవరం: వజ్రభారతి, ఏప్రిల్ 25:** జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నుండి జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి శనివారం ప్రభుత్వ భూములు, చెరువు భూములపై వున్న ఆక్రమణల తొలగింపు పై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, డిప్యూటీ ఎంపీడీవోలు, వాచ్ డాగ్ కమిటీ సభ్యులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో 362 ఎకరాల విస్తీర్ణంలో 7,458 ఆక్రమణలు గుర్తించడం జరిగిందని, మార్చి నెలాఖరు నాటికి కేవలం 35 ఎకరాల విస్తీర్ణంలో 1,102 అక్రమణాలను మాత్రమే తొలగించడం జరిగిందన్నారు. ఇరిగేషన్, పంచాయతీరాజ్, రెవెన్యూ, మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ నీటి వనరులు, చెరువు భూములు,ఇతర ఆక్రమణలను పూర్తిస్థాయిలో తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి ఎన్ని ఎకరాలు ఆక్రమణలలో ఉన్నది, ఏ మేరకు తొలగించడం జరిగింది సమీక్షించారు. డివిజనల్, మండల స్థాయిలలో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతి వారం ఆక్రమణల తొలగింపుపై చేపట్టవలసిన కార్యాచరణ పై చర్చించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ శాఖ కు సంబంధించి ఆక్రమణదారులకు తాసిల్దారుల ద్వారా నోటీసులు అందజేసి, వాటిని తొలగించడానికి చర్యలు తీసుకొని ప్రగతి నివేదికలను అందజేయాలన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఆక్రమణల తొలగింపుపై పర్యవేక్షించాలని డిఆర్ఓ బి. శివన్నారాయణ రెడ్డి అధికారులు ఆదేశించారు. ఈ గూగుల్ మీట్లో డిపిఓ వై.దోసి రెడ్డి, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ ఎండిఓలు, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీ బంక్ శ్రీను జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు



**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,ఏప్రిల్,25:-** ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీనివాస్ (బంక్ శ్రీను) జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు హాజరయ్యారు. ఆయన బంక్ శ్రీను చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజే శారు. శ్రీను సేవలు, పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని గిరిబాబు అభినందించారు. ఈ సందర్భంగా గ్రామంలో నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనుకి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు తమ అభిమాన నాయకులు ముద్రగడ గిరిబాబుకి, బంకు శ్రీనుకి భారీ గజమాల వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు సారిపల్లి గంగరాజు,పెదిరెడ్డి నాని,గొర్ల రాంబాబు,సామన శివాజీ,నారిపిరెడ్డి వీరబాబు సారిపల్లి గోవింద్,ఎండి పేట యూత్ సభ్యులు,బంక్ శ్రీను అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తనకు జన్మదిన శు భాకాంక్షలు ప్రత్యక్షంగా,పరోక్షంగా వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా జన్మదిన శు భాకాంక్షలు చెప్పిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలిసెట్--2026 పరీక్షల నిర్వహణను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

### అన్ని సౌకర్యాలతో ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణ



**భీమవరం: వజ్రభారతి, ఏప్రిల్ 25:** నరసాపురంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలిసెట్--2026 పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో సీటింగ్ ఏర్పాట్లు, లైటింగ్ సదుపాయాలు, త్రాగునీటి సౌకర్యం, వైద్య శిబిరాల ఏర్పాటు వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. అభ్యర్థుల హాజరు శాతం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పోలిసెట్--2026 పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సక్రమంగా నిర్వహించబడినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పగడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 25న నిర్వహించిన పోలిసెట్--2026 పరీక్షలు ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 26 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అందులో తాడేపల్లిగూడెంలో 4 కేంద్రాలు, తణుకులో 10 కేంద్రాలు, భీమవరంలో 8 కేంద్రాలు, నరసాపురంలో 4 కేంద్రాలు ఏర్పాటు చేయబడినట్లు వివరించారు. ఈ పరీక్షలకు జిల్లాలో మొత్తం 8,615 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి అంతరాయాలు లేకుండా విజయవంతంగా పూర్తిచేసేందుకు సహకరించిన అధికారులను అభినందించారు. అభ్యర్థులకు అన్ని అవసరమైన సౌకర్యాలు కల్పించడం ద్వారా వారికి అనుకూలమైన పరీక్షా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పనిచేశామని కలెక్టర్ పేర్కొన్నారు.



## వేసవిలో పిల్లలు జాగ్రత్త...: సీఐ పులిశేఖర్ గౌడ్

**తుగ్గలి ఏప్రిల్ 25 (వజ్ర భారతి న్యూస్):** వేసవికాలంలో చిన్నపిల్లలు ఈత కోసం కాల్వలు, కుంటలు, చెరువులు వద్దకు వెళ్లి ప్రమాదానికి గురై అవకాశాలు ఉన్నాయని చిన్నపిల్లలు తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పత్తికొండ రూలర్ సీఐ పులిశేఖర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. చిన్నపిల్లలను ఒంటరిగా వెళ్ళనీయకుండాగా జాగ్రత్తగా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని సీఐ పేర్కొన్నారు. ఏదైనా అనుకోకుండగా ప్రమాదం జరిగితే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని,లేదా డయాల్ 112, 100 కు గాని సమాచారం ఇవ్వాలన్నారు.

## ఒమ్మంగిలో చిన్నారిపై దారుణ దాడి-తండ్రికి 14 రోజుల రిమాండ్

### వివరాలు వెల్లడించిన ఎస్సై లక్ష్మీకాంతం



**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,ఏప్రిల్,25:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో ఏడు సంవత్సరాల బాలుడిపై జరిగిన దారుణ ఘటనకు సంబంధించి ఎస్సై లక్ష్మికాంతం వేగంగా దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిని అరెస్టు చేశారు. ఈ నెల 13వ తేదీ అర్ధరాత్రి సమయంలో పెండ్యాల నేహాల్ అనే బాలుడు ఆటో సీటును చింపాడనే కారణంతో అతని తండ్రి పెండ్యాల చంద్రరావు కోపోద్రిక్తుడై బాలుడిపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇనుప రాడ్‌తో కొట్టడంతో పాటు అట్లకరతో కాల్చి తీవ్ర గాయాలు కలిగించాడు. ఈ ఘటనపై బాలుడి పెద్దమ్మ పెండ్యాల వీరమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన ఎస్ఐ లక్ష్మీకాంతం దర్యాప్తు చేపట్టారు. గాయపడిన బాలుడికి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించగా,వైద్యుల ఇచ్చిన సర్టిఫికెట్ ఆధారంగా పూర్తి వివరాలు సేకరించారు. దర్యాప్తు అనంతరం నిందితుడు పెండ్యాల చంద్రరావును పోలీసులు ఏప్రిల్ 25న అరెస్టు చేసి, సంబంధిత పత్రాలతో న్యాయస్థానంలో హాజరుపరిచారు. చిన్నారిపై అమానుషంగా దాడి చేసిన విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించారు. ఈ ఘటన అప్పట్లో స్థానికంగా తీవ్ర కలకలం రేపగా,చిన్నారులపై హింసకు తావులేదని పోలీసులు హెచ్చరించారు.



## బాధితుడు తామరాడ కృష్ణను పరామర్శించిన సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు...

### నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్...

**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 25:** నరసాపురం మండలం కొప్పర్రు గ్రామంలోని రహదారి ఆక్రమణలపై అధికారులకు ఫిర్యాదు చేసినందుకు గాను సామాజిక కార్యకర్త తామరాడ కృష్ణపై జరిగిన హత్యాయత్నాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు తీవ్రంగా ఖండించారు. ప్రస్తుతం తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణను శనివారం భీమారావు పరామర్శించి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా కోనాల భీమారావు మాట్లాడుతూ కృష్ణపై దాడికి పాల్పడిన నిందితులను పోలీసులు వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలన్నారు. కొప్పర్రు గ్రామంలోని అక్రమ నిర్మాణాలకు బాధ్యులైన వారిని ఈ హత్యాయత్నం కేసులో ముద్దాయిలుగా చేర్చాలని ఆ ఆక్రమణలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. తనకు ప్రాణహాని వుందని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు కృష్ణ గతంలోనే మొరపెట్టుకున్నారని, ఉన్నతాధికారులు ఆదేశించినప్పటికీ, రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యం వహించిన నరసాపురం సీఐ, ఎస్ఐలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. తీవ్రంగా గాయపడిన తామరాడ కృష్ణకు ప్రభుత్వం మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని కోరారు..అక్రమాలను ప్రశ్నించిన వ్యక్తిపై పదే పదే దాడులు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోకపోవడం దారుణమని, బాధితుడికి న్యాయం జరిగే వరకు సీపీఐ అండగా వుంటుందని భీమారావు పేర్కొన్నారు.

## పాలకొల్లు ఫెమినా క్లబ్ ఆధ్వర్యంలో హెచ్ పి వి వ్యాక్సిన్ పంపిణీ.





**పాలకొల్లు, వజ్ర భారతి, ఏప్రిల్ 25:** పాలకొల్లు లో ఉన్న ఫెమినా క్లబ్ వారు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్టిక్ లైన్స్ గేట్ నెంబర్ వావిలాల సరళా దేవి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా సరళా దేవి మాట్లాడుతూ ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ వల్ల విద్యార్థుల ఆరోగ్యానికి పూర్తి భద్రత, భవిత ఉంటుందని, ఇంటర్నేషనల్ లైనిజం ద్వారా ఇంత మంచి వ్యాక్సిన్ ని గవర్నమెంట్ తో పాటుగా లైనిజం ద్వారా మేము కూడా అందిస్తున్నందుకు సంతోషంగా ఉందని, దీనికి పూర్తిగా తల్లిదండ్రులు అర్థం చేసుకుని వారికి చదువుతో పాటుగా మంచి ఆరోగ్యాన్ని ఇచ్చే ఈ వ్యాక్సిన్ కి వారు కూడా సహకరించాలని, విద్యార్థులకు ఈ వ్యాక్సిన్ వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని, తల నుండి పాదాల వరకు మనిషికి ఎటువంటి క్యాన్సర్ అనేది రాకుండా నివారణ చేసే శక్తి ఈ వ్యాక్సిన్ ఉందని ప్రతి విద్యార్థికి మూడు తఫాలుగా ఈ వ్యాక్సిన్ డాక్టర్స్ సలహా మేరకు అన్ని రకాల సదుపాయాలతో వ్యాక్సిన్ అందిస్తున్నామని ఇంత మంచి కార్యక్రమానికి నన్ను ముఖ్య అతిథిగా ఆహ్వానించి ఈ కార్యక్రమం నాచే ప్రారంభించడటం చాలా సంతోషమని దీనికి కారకులైన పాలకొల్లు ఫెమినా కెమినా క్లబ్ వారిని, గవర్నర్ ఎన్ వి పాపారావు నాయుడు కి డిస్ట్రిక్ట్ ఫస్ట్ ఉమెన్ ఎన్వి అన్నపూర్ణా దేవి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సుమారుగా 100 మందికి ఈ వ్యాక్సిన్ వేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సెక్రటరీ కే కామేశ్వరరావు, జోన్ చైర్ పర్సన్ వసంతకుమారి, తదితర డిస్ట్రిక్ట్ లైన్ లీడర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

### గణపతి తదితరులు ఇంకా అజ్ఞాతంలోనే ఉన్నారు

### తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్: తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం అంతిమదశకు చేరుకోవడంతో మిగిలిన వారు కూడా లొంగుబాట పట్టారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 47 మంది అజ్ఞాత మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరారు. లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, అలాగే దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన కీలక నేతలు ఉన్నారు. ముఖ్యంగా హేమ్లా ఇతు (అలియాస్ విజ్జా), పోడియం లచ్చు (అలియాస్ మనోజ్) వంటి నాయకులు ఈ జాబితాలో ఉన్నారని డీజీపీ తెలిపారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు భారీగా ఆయుధాలు కూడా అప్పగించారు. మొత్తం 32 ఆయుధాలు, అలాగే 515 తూటాలు పోలీసులకు సమర్పించినట్లు డీజీపీ వెల్లడించారు. వీటిలో ఎకె-47, పలు రకాల రైఫిల్స్‌తో పాటు పిస్టల్స్, రివాల్వర్, మస్కెట్ గన్స్ వంటి వివిధ రకాల ఆయుధాలు ఉన్నాయి.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానం కారణంగా ఈ మావోయిస్టు కేడర్లు లొంగుబాటుకు ముందుకొచ్చారని చెప్పారు. దక్షిణ బస్తర్ డివిజన్ ప్రస్తుతం పూర్తిగా నిర్వీర్య స్థితికి చేరిందని కూడా డీజీపీ వ్యాఖ్యానించారు. లొంగిపోయిన వారిలో ఖఒఉం బెటాలియన్‌కు చెందిన 4 మంది, ఆఐ÷ూజిఅకు చెందిన 28 మంది, అలాగే 9వ, 30వ ప్లాటూన్‌లకు చెందిన 15 మంది ఉన్నారని వివరించారు.

# కూటమి ఐక్యతను చాటే విధంగా క్రికెట్ టోర్నమెంట్

### తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి.. తణుకులో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే







**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 25:** అమరావతి రాజధాని శాశ్వత రాజధానిగా పార్లమెంటులో చట్టం ద్వారా రాష్ట్ర ప్రజల కల నెరవేరిందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శనివారం తణుకు కూటమి ఐక్యతను ప్రతిబింబించే విధంగా ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తణుకులో అమరావతి శాశ్వత రాజధానిగా ప్రజల రాజధానిగా అందరి కలలు తీరిన సందర్భంలో కూటమి పార్టీ నాయకులంతా కలిసి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. తెలుగుదేశం, బిజెపి, జనసేన టీములుగా ఏర్పడి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసుకోవడం హర్షనీయమని అన్నారు. గత ఐదేళ్ల వైసిపి పరిపాలనలో జగన్మోహన్ రెడ్డి 3 రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడి విధ్వంసకర పాలన చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి ఏర్పాటు చేసుకోవడం పట్ల ఆయన హర్షం తెలియజేశారు. భవిష్యత్తు రాష్ట్రానికి శాశ్వత రాజధాని అమరావతి ఉంటుందని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి తుగ్లక్ పరిపాలనలో తుగ్లక్ ఆలోచనలతో మావిగన్ పేరుతో ఆయన చేసిన పనులు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. తణుకు నియోజకవర్గంలో సైతం కూటమి నాయకులు సమన్వయంతో సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు అందించాలనే లక్ష్యంతో కూటమి నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కృషి నియోజకవర్గంలో ప్రత్యేకంగా నిలుస్తుందని అన్నారు. కూటమి ఐక్యతకు కృషి చేస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషిని స్ఫూర్తిగా తీసుకొని తణుకు నియోజకవర్గంలో సైతం అభివృద్ధిని మరింత ముందుకు తీసుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మవరం గ్రామంలో మురళీకృష్ణం రాజు పర్యటన

### ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం ..మృతుడి కుటుంబానికి పరామర్శ, అండగా ఉంటానని భరోసా





**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,ఏప్రిల్,25:-** కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం: ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో వైయస్సార్ సిపి నాయకుడు, నరసాపురం పార్లమెంటు పరిశీలకుడు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలు మరియు అకాల మరణ ఘటనల నేపథ్యంలో బాధిత కుటుంబాలను స్వయంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చేతికి శస్త్రచికిత్స చేయించుకున్న అప్పికొండ వెంకటరమణను ఇంటికి వెళ్లి కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చికిత్స వివరాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైతే మరింత సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే మరో ప్రమాదంలో గాయపడి కాలికి శస్త్రచికిత్స చేయించుకున్న పిర్ల సత్తిబాబును పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని, ప్రస్తుతం జరుగుతున్న చికిత్సపై వైద్య సూచనలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా వారికి కూడా ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి, కుటుంబానికి ఎప్పుడైనా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఇక గ్రామంలో జరిగిన విషాద ఘటనలో భాగంగా గోణగాని గోపి కుటుంబాన్ని సందర్శించారు. గోపి కుటుంబానికి చెందిన బామ్మర్ది కృష్ణ అకాల మరణంపై ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను మురళీకృష్ణం రాజుకు వివరించగా, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లు నాగేశ్వరరావు, కోలా తాతబాబు, జువ్వల దొరబాబు, కోన బాబ్జి, పులి సత్తిబాబు, గోణగాని నానాజీ, పిర్ల శివ, చింతల రాజు, అప్పికొండ విజయ్ కుమార్, అప్పికొండ పవన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మెడ్ యునైటెడ్ ఉచిత వైద్యం పేదలకు వరం









**వీరవాసరం, వజ్ర భారతి, ఏప్రిల్ 25:** పాలకొల్లు మెడ్ యునైటెడ్ హాస్పటల్ వారు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం పేదలకు వరమని కార్డియోలాజిస్ట్ హృదయ్ మోహన్, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ శంకర్, జనరల్ మెడిసిన్ వైద్యులు కట్రెడ్డి మౌనిక, టి కుసుమ భావనలు అన్నారు. శనివారం వీరవాసరం మండలం కొణితివాడ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలకొల్లు మెడ్ యునైటెడ్ హాస్పటల్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, వెంకట తన్విక మెడికల్స్ పమిడికొండల బాలాజీ సహకారంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత కార్డియో, గ్యాస్ట్రో, జనరల్ వైద్య శిబిరాలను హృదయ్ మోహన్, శంకర్, మౌనిక, కుసుమ భావన లు ప్రారంభించి మాట్లాడారు. మారుతున్న జీవనశైలి వల్ల వస్తున్న అనారోగ్య సమస్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల నిరుపేదలకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. మెడ్ యునైటెడ్ పాలకొల్లు క్లస్టర్ హెడ్ వేగేశ్న గౌతమ్ రాజు, సేల్స్ మెనేజర్ పమ్మి ఏడుకొండలు మాట్లాడుతూ కిమ్స్, మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ యాజమాన్యం సహకారంతో మెరుగైన ఉచిత వైద్య సేవలను పేదలకు అందించడం ఆనందంగా ఉందన్నారు. దీనికి సహాయ, సహకారాలు అందిస్తున్న గ్రామ ప్రజలకు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. మెడ్ యునైటెడ్ హాస్పటల్ సేవలను వివరించారు. గ్రామ కార్యదర్శి నడపన లక్ష్మీ అలివేలు మంగతయారు, పమిడికొండల బాలాజీ లు పర్యవేక్షించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మెడ్ యునైటెడ్ సిబ్బంది కృష్ణ భగవాన్, సారథి, కిరణ్, రాజేష్, సుమ, నాజర్, సుదీర్, మహేష్, మార్టిన్, నర్సింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.



## వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు పంపిణీ



**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,ఏప్రిల్,25:-** పట్టణంలోని నిరుపేద వృద్ధులు,బిక్షాటన చేసే కొంతమందికి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఆహార పొట్లాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ అడపా శివ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా కొంతమంది నిరుపేదలకు ఆహార పొట్లాలను,వాటర్ బాటిల్స్ ను అందజేయడం జరిగిందన్నారు.ఇలా పెళ్లి రోజు,పుట్టినరోజు,తదితర కార్యక్రమాలు ఏమైనా ఉంటే ఆహార పొట్లాలు అందజేద్దామనుకునేవారు మా వివేకానంద సేవా సమితి సభ్యులను సంప్రదిస్తే నిరుపేదలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు పెండ్యాల రాజు,ఆకుల శివాజీ,దాసరి కృష్ణ,మల్లి బాబు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో ఇంధన సంక్షోభం

### రైతుల ఆవేదన -- ట్రాక్టర్లకు డీజిల్ దొరకక ఇబ్బందులు



**జీలుగుమిలి (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్25:** జీలుగుమిల్లి మండల కేంద్రంలో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రంగా కనిపిస్తోంది. పెట్రోల్ బంకుల్లో డీజిల్ అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్లను నడపాల్సిన పరిస్థితుల్లో డీజిల్ లేక నిలిచిపోయాయి. దీంతో సాగు పనులు ఆలస్యం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం వేసవి కాలం కావడంతో వ్యవసాయ కార్యకలాపాలు కీలక దశలో ఉన్నాయి.ఈ సమయంలో డీజిల్ కొరత రైతులకు పెద్ద దెబ్బగా మారింది.పలు బంకుల్లో డీజిల్ సరఫరా నిలిచిపోయిందని సమాచారం.దూర ప్రాంతాలకు వెళ్లి డీజిల్ తెచ్చుకుందాం అన్న దొరకని పరిస్థితి. ఎక్కడ డీజిల్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంధన సరఫరాను పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు.లేదంటే వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.తక్షణ చర్యలు తీసుకొని రైతు సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చేగొండపల్లిలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు

### శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి -- విజయ్ నాయక్ దంపతుల చేతుల మీదుగా కేక్ కటింగ్

**పోలవరం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 25:** పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో జల్లేపల్లి చిన్న కొండ శ్రీరామ్, యువనాస్, త్రినాథ్‌ల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ వేడుకలకు శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ్ నాయక్ దంపతులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. వారి చేతుల మీదుగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించగా, పుట్టినరోజు జరుపుకుంటున్న యువకులకు శుభాకాంక్షలు తెలిపారు.వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆశీర్వదించారు. గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను మరింత ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. స్నేహితులు, బంధువులు కలిసి ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు.

మొత్తం కార్యక్రమం హర్షోల్లాసంగా విజయవంతంగా ముగిసింది.



# ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి దాతల కృషి





### అభినందనీయం ఎమ్మెల్యే సత్యప్రభ

**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,ఏప్రిల్,25:-** ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రికి ఎర్రవరం సిపిఎం కర్మాగారం యజమాన్యం దాతృత్వంతో అందజేసిన జనరేటర్ ను,ఏలేశ్వరం దాతల ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన విశ్రాంతి షెడ్డును ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ఆస్పత్రికి జనరేటర్ ను అందజేసిన సీపీఎఫ్ యాజమాన్యానికి,విశ్రాంతి షెడ్డును నిర్మించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.మెరుగైన వైద్యాన్ని అందిస్తున్న వైద్యులను అభినందించారు.అనంతరం దాతలకు ఎమ్మెల్యే సాలువలతో సత్కరించారు. సిహెచ్సి చైర్మన్ వాగు రాజేష్ మీడియాతో మాట్లాడుతూ సిపిఎఫ్ యాజమాన్యం జనరేటర్ అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.అలాగే దాతల ఆర్థిక సహకారంతో షెడ్డును ఏర్పాటు చేయడం జరిగిందని,ఆస్పత్రికి ఫ్యాన్లు,రోగులు కూర్చునేందుకు బెంచ్ అందించిన దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలుతెలియజేశారు.

**...దాతలవివరాలు....**

దుర్గా అజయ్ రూ.50వేలు,సిహెచ్సి చైర్మన్ వాగు రాజేష్ రూ.50వేలు, రాతికింది వేణుగోపాలం కుమారులు రూ25వేలు,సిరి ఫుడ్స్ కృష్ణ రూ. 10వేలు,గోగుల సుబ్బరాజు మాణిక్యం దంపతులు రూ.10వేలు,వాగు శ్రీనుమూర్తి సుబ్బలక్ష్మి దంపతులు రూ.10వేలు,గోగుల మూర్తి దంపతులు రూ.10వేలు,తాపీ మేస్త్రి శంకర్ రూ.25 వేలు,మెడికల్ షాప్ చిన్న మెడికల్ బెడ్ రూ.40 వేలు,సిమ్మెంటు బల్లలు అందజేసిన దాతలు నానిశెట్టి చారిటబుల్ ట్రస్ట్ అధినేతలు సాయిరాం,మణికంఠ,మామిడిపాక సతీష్,ఆర్ఆర్ ఫ్యాన్సీ స్వరూప్,గొల్లపూడి త్రిమూర్తులు, కంది వెంకన్న,ఈతకోట వాసు,మాటుమర్రి వీరబాబు రెండు టేబుల్స్,సీలింగ్ ఫ్యాన్లు అందజేసిన దాతలు వాగు సూరిబాబు,లలిత వెంకన్న బాబు,అనంతపల్లి శ్రీను,ఐసీ కృష్ణ,ఊర కమలాకర్,తాళ్లూరి గొల్లజీరావు ఫ్రిడ్జ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు బొదిరెడ్డి గోపి, అలమండ చలమయ్య,మూది నారాయణస్వామి, పసలసూరిబాబు,సిహెచ్సి వైస్ చైర్మన్ జొన్నాడ వీరబాబు,బుగతా శ్రీను,మైరాల కనకారావు, మామిడి లలిత,మైరాల నాగేశ్వరరావు,ఎంపీడీవో వర్మ, ఆసుపత్రి సూపర్డెంట్ రమేష్ ,ఆస్పత్రి వైద్య సిబ్బంది,సిపిఎఫ్ కర్మాగారం యాజమాన్యం,ఆర్యవైశ్య పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### ఏపీలో 33శాతం మహిళా రిజర్వేషన్

## అమలు చేసే దమ్ముందా?

**ముఖ్యమంత్రి చంద్రబాబుకు జమ్మలమడక సూటి ప్రశ్న..**

**ఎప్పుడో ఆమోదం పొందిన మహిళ రిజర్వేషన్ ప్రస్తావన ఇప్పుడెందుకు..**

**రాష్ట్రం లో మహిళా రిజర్వేషన్ పై మీ నిర్ణయం చెప్పాలి..**

**మహిళల పట్ల గౌరవం ఉంటే చంద్రబాబు నిజం చెప్పాలి..**

**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,ఏప్రిల్,25:-** పార్లమెంట్ లో మహిళా బిల్లు వీగిపోయిందంటూ కూటమి పక్షాలు నానా రాద్ధాంతం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి. శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆమె మాట్లాడుతూ 2023 లో ఫార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన బిల్లు ఇప్పుడు వీగిపోయిందని అసత్యాలతో జనంలో గందరగోళం సృష్టించడం ఏంటన్నారు. కేంద్రం సంగతి అంటుంచి అసలు రాష్ట్రం లో మహిళా రిజర్వేషన్ పై మీ పార్టీ స్టాండ్ ఏంటో చెప్పాలని చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నట్టే రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పునర్విభజన బిల్లుకు సంపూర్ణ మద్దత్తు తెలిపారని పేర్కొన్నారు. అయితే నియోజకవర్గాల పునర్విభజన చిత్తశుద్ధితో చేపట్టాలంటే జగన్ సూచనలను పరిగణలోకి తీసుకోవాలన్నారు నాగమణి. 1971 జనాభా లెక్కల ప్రాతిపదికన చేపడితే ఆయా రాష్ట్రాల వాటలో ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాలకు ఈ ప్రక్రియ వల్ల ఇబ్బంది తలెత్తకుండా చూడాలన్నారు. అలాగే దమాషా ప్రకారం సీట్ల పెరుగుదల పై కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఇచ్చిన హామీ పై కసరత్తు చేయాలన్నారు.. అయితే కూటమి పక్షాలు చేసిన తప్పిదం వల్ల కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు బిల్లును వ్యతిరేకించాయని తెలిపారు. బిల్లు పై చర్చ సందర్భంగా మన రాష్ట్ర నుంచి మహిళా మంత్రులు ప్రజాప్రతినిధులు నిండుగా ముస్తాబయ్యి పార్లమెంట్ కు వెళ్లింది ఫోటో షూట్



ల కోసమే అన్నట్టు ఉందన్నారు. మహిళా బిల్లుకు డీలిమిటేషన్ బిల్లుకు మహిళా బిల్లు కు సంబంధం ఏంటో కూటమి నేతలు చెప్పాలన్నారు. ఇక మహిళా బిల్లు వీగిపోవడానికి ప్రతిపక్షాలే కారణం అంటూ ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రచారం చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుందన్నారు. మహిళలను మరింత మభ్యపెట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలంటూ చంద్రబాబు నానా హంగామా చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో భానుడి ప్రతాపంతో జనం అసస్థలు పడుతుంటే చంద్రబాబు ఆందోళనలకు పిలుపునివ్వడం పై మండిపడ్డారు. ప్రజాధనంతో నిర్వహించే అసెంబ్లీ అంటే చంద్రబాబు ఏమాత్రం గౌరవం లేదని, కూటమి పక్షాలు చేసిన తప్పును ప్రతిపక్షాలపై నెట్టేందుకు పవిత్రమైన అసెంబ్లీని వేదిక చేసుకోవడం సిగ్గు చేటన్నారు జమ్మలమడక నాగమణి..



## పకృతి వ్యవసాయం పై అవగాహన ఏ ఓ కాకినాడ రూరల్

**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,ఏప్రిల్,25:-** మండల వ్యవసాయ అధికారి (ఏ ఓ) తూరంగి గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పిస్తూ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది మరియు వి ఏ ఏ లు కూడా హాజరయ్యారు. రైతులకు రసాయన రహిత సాగు పద్ధతులు, నేల ఆరోగ్యం పరిరక్షణ, తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందే విధానాల గురించివివరించారు.

## మిస్సింగ్ కేసులో ఆచూకీ లభ్యం, బంధువులకు అప్పగింత...



**తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 25:** తాళ్లపూడి పోలీస్ స్టేషన్ పరిధి లో మలకపల్లి గ్రామానికి చెందిన కడిమి కీర్తన భర్త సాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు అయిన మహిళ మిస్సింగ్ కేసులో, కీర్తన, సంవత్సరం వయసు గల పాపను విజయవాడ బస్టాండ్ నందు ఉన్నట్లు గుర్తించి తీసుకువచ్చినట్లు తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ తెలిపారు. కుటుంబ కలహాల నేపథ్యంలో మలకపల్లి తన ఇంటి నుండి బయలుదేరి కొవ్వూరు అన్న గారి ఇంటికి వెళ్తానని చెప్పి, విజయవాడ వెళ్లారు. కుటుంబ సభ్యులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చి బంధువులకు అప్పగించామని తెలిపారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వింజరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన ర్యాలీ

### మలేరియా నివారణ మన చేతుల్లోనే-- వైద్యాధికారుల పిలుపు

**పోలవరం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 25:** వింజరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రపంచ మలేరియా దినోత్సవం (ఏప్రిల్ 25) సందర్భంగా మలేరియా నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మలేరియా నిర్మూలన కోసం మనమందరం కలిసికట్టుగా పని చేద్దాం అనే సందేశంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ మురళీధర్, డాక్టర్ వాసు ప్రజలకు మలేరియా నివారణపై ముఖ్య సూచనలు అందించారు. నిద్రపోయే సమయంలో తప్పనిసరిగా దోమల తెరలు ఉపయోగించాలి ఇంటి పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలి జ్వరం, వణుకు, చెమటలు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలి ఉచితంగా అందించే సేవలు మలేరియా పరీక్షలు ఉచిత చికిత్స వైద్య సలహాలు నివారణ మార్గదర్శకాలు ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





## వ్యవసాయ పనులకు డీజిల్ దెబ్బ

**తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 25:** తాళ్లపూడి మండలం లో డీజిల్ సరఫరా లేక రైతాంగం ఇబ్బంది ఎదుర్కొన్నారు. శుక్రవారం రాత్రి నుండే డీజిల్ కొరత వార్తలు రావటం తో ప్రజలు ఆందోళన పడ్డారు. ప్రస్తుతం వరి కోతలు సమయం కావడం తో ఎప్పటికప్పుడే డీజిల్ పట్టుకెళ్లే వరి కోత మిషన్ దారులు స్వంత వాహన దారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం 11 గంటల నుండి తాళ్లపూడి మండలం చుట్టుప్రక్కల బంక్ ల్లో డీజిల్ లేదనే సమాధానం వచ్చింది. కాగా రాజుస్ సర్వీస్ స్టేషన్ లో మాత్రం వచ్చిన ప్రతి వారికి ఎంతో కొంత డీజిల్ సరఫరా చేశారు. కొన్ని బంకు ల్లో ఖాతా దారులు అని ఎక్కువ మొత్తం లో డీజిల్ సరఫరా చెయ్యటం వల్ల చిన్న చిన్న వారికి ఇబ్బంది కలిగింది. డీజిల్ కొరత, పెట్రోల్ బంక్ వద్ద రద్దీ అన్న సమాచారం తో స్థానిక రెవెన్యూ యంత్రాంగం బంక్ ల యాజమాన్యం తో స్టాక్ ఉన్నంత వరకు అమ్మాలని జాగ్రత్తలు చెప్పారు. కానీ చిన్న చిన్న వాహనాలు, వరి కోత యంత్రాలు ను దృష్టిలో పెట్టుకోలేదు.

## యువత సైబర్ నేరాలు, బెట్టింగ్ మాయాజాలంలో పడవద్దు -- ఎమ్మెల్యే రోషన్ కుమార్

### సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు కొత్త వాహనం ప్రారంభం పోలీసింగ్‌పై ప్రశంసలు



**చింతలపూడి (వజ్రభారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్25:** శనివారం ప్రస్తుత సమాజంలో యువత క్రికెట్ పందేలు, బెట్టింగులు మరియు సామాజిక మాధ్యమాల ద్వారా జరుగుతున్న సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ సూచించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో అక్రమ కార్యకలాపాలకు పాల్పడటం ప్రమాదకరమని హెచ్చరించారు. అలాంటి మాయాజాలాలకు లోనుకాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని యువతకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వం కేటాయించిన కొత్త వాహనాన్ని ఎమ్మెల్యే రోషన్ కుమార్ ప్రారంభించారు. అనంతరం కార్యాలయాన్ని పరిశీలించారు. కార్యాలయంలో ప్రజలకు అనుకూలమైన పోలీసింగ్ వాతావరణం కనిపిస్తోందని, సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్‌ను అభినందించారు. ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీస్ శాఖకు అందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. నేరాల నియంత్రణలో పోలీసులు ఉపయోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ఉపయోగకరంగా ఉందని అభిప్రాయపడ్డారు.

## మొక్కలు నాటి పచ్చదన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కే.ఈ, శ్యాం కుమార్

### రూ.2.06 కోట్ల సీసీ రహదారుల ప్రారంభం





**పత్తికొండ, ఏప్రిల్ 25 ( వజ్ర భారతి న్యూస్) :** పర్యావరణ పరిరక్షణకు పచ్చదనం కీలకమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యాం కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని కర్నూల్ రోడ్ సుస్వాగతం బోర్డు వద్ద రహదారి ఇరువైపులా మొక్కలు నాటి పచ్చదన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం పట్టణంలో పలు సీసీ రహదారులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కర్నూల్ రోడ్ సుస్వాగతం బోర్డు పక్కన రూ.65 లక్షలు, రాందాస్ నగర్‌లో రూ.70 లక్షలు, కటికే వీధి నుండి బ్యాంకు వరకు రూ.43 లక్షలు, ఆంజనేయ నగర్‌లో పీలస్ పీర్ల స్వామి గుడి పక్కన రూ.16 లక్షలు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రూ.12 లక్షలతో నిర్మించిన రహదారులు ప్రారంభమయ్యాయి. మొత్తం రూ.2 కోట్లు 6 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ కూటమి ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. గత వైసీపీ పాలనలో రహదారులు అధ్వానంగా మారాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కోట్లాది రూపాయలతో సీసీ రహదారుల నిర్మాణాన్ని ప్రారంభించామని చెప్పారు. పత్తికొండ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో 100 శాతం సీసీ రహదారులు నిర్మించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మవరంలో ఉపాధి శ్రామికులకు ఎస్సై లక్ష్మికాంతం పలు చట్టాలపై అవగాహన

### బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం.. వేసవి సెలవుల దృష్ట్యా పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,ఏప్రిల్,25:-** ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో ఉపాధి శ్రామికులకు స్థానిక ఎస్సై లక్ష్మికాంతం పలు ముఖ్యమైన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, పోక్సో చట్టం, మిస్సింగ్ కేసులపై సమగ్రంగా వివరించారు. ఎస్సై లక్ష్మికాంతం మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టపరంగా నేరమని, ఇలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత లింకులు, కాల్స్‌పై జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. పిల్లల భద్రతకు సంబంధించి పోక్సో చట్టం ఎంత ముఖ్యమో వివరించిన ఆమె, అనుమానాస్పద పరిస్థితులు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. మిస్సింగ్ కేసుల విషయంలో మొదటి గంటలే కీలకమని, ఆలస్యం చేయకుండా సమాచారం ఇవ్వాలని చెప్పారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వేసవి సెలవుల్లో పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎండల తీవ్రతతో పాటు సెలవుల్లో పొంచి ఉన్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు, విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. సెలవుల్లో సరదా కోసం పిల్లలు కాలువలు, చెరువులు, బావుల వద్దకు ఈతకు వెళ్లడంవల్ల లోతు తెలియక ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. కావున విద్యార్థులు కాలవలు, బావులు, వాగులకు దూరంగా ఉండాలని సూచించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున మధ్యాహ్నం సమయంలో పిల్లలను బయటకు పంపవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీబీ జీ రామ్ జీ శ్రామికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని సన్నిధికి జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దంపతులు విచ్చేశారు





**శంఖవరం వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు ఏప్రిల్ :-25 :** ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దంపతులు విచ్చేశారు వీరికి దేవస్థానం చైర్మన్ ఐ. వి రోహిత్ దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎన్. సూర్య చక్రధరరావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలుకారు దర్శనం అనంతరం వేద పండితులు వేదా ఆశీస్సులు అందజేయగా రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు దంపతులకు చైర్మన్ ఐ.వి రోహిత్ శ్రీ స్వామివారి శేష వస్త్రమును కార్యనిర్వహణ అధికారి ఎన్. సూర్య చక్రధర రావు శ్రీ స్వామివారి ప్రసాదమును శ్రీ స్వామివారి చిత్రపటంను అందజేశారు ఈ సందర్భముగా ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు ను కలిసి ప్రత్తిపాడు నియోజకవర్గంలో పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి ప్రతి అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బద్ది రామారావు మణి మాజీ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు మాజీ టౌన్ ప్రెసిడెంట్ వీర్ల సూరిబాబు రాజాల చిట్టిబాబు పలివేల సతీష్ బందారు రాంబాబు మద్దు వీరబాబు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ కి ఘన నివాళులు: పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**జీలుగుమిల్లి (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 25:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ ఇటీవల పరమపదించడంతో, పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు వారి నివాసానికి వెళ్లి ప్రస్తుత పౌర సరఫరాల శాఖ మంత్రి, ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ని పరామర్శించారు. ఈ సందర్భంగా నాదెండ్ల భాస్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ, రాష్ట్ర రాజకీయాల్లో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందు (చినబాబు), నాయకులు దుగ్గిన శ్రీనివాస్, పూణెం ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.





## పెళ్లి వేడుకలకు డీజేలు వాడితే చర్యలు తప్పవు: తుగ్గలి ఎస్సై పి.నరేష్

**తుగ్గలి ఏప్రిల్ 25 ( వజ్ర భారతి న్యూస్):** పెళ్లి వేడుకల్లో డిజె సౌండ్స్ వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తుగ్గలి ఎస్ఐ పి. నరేష్ తెలిపారు. అర్ధరాత్రి వేళలో డిజె సౌండ్స్ తో చాలా గందరగోళం సృష్టిస్తున్నారని ప్రజలు ఫిర్యాదులు చేశారు అదేవిధంగా గుండెజబ్బు ఉన్నవాళ్లు, వృద్ధులు ఈ డీజే శబ్దాల వల్ల అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. పెళ్లి వేడుక సంతోషంగా జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూడదని తుగ్గలి ఎస్సై నరేష్ అన్నారు ఆదేశాలను ఉల్లంఘించిన వారికి సంబంధించిన డీజేలను సీజ్ చేయడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తుగ్గలి ఎస్సై నరేష్ హెచ్చరించారు.

## లింగంపర్తి గ్రామంలో వైసీపీ పార్టీని వీడి టిడిపి పార్టీలో చేరిన పలు కుటుంబాలు..

### కండువా కప్పి పార్టీ ఆహ్వానించిన ఎమ్మెల్యే సత్యప్రభ.

### మండల పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు సమక్షంలో టీడీపీ పార్టీలో చేరిన పలు రజక కుటుంబాలు



**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,ఏప్రిల్,25:-** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, ఆధ్వర్యంలో మాజీ 10 వార్డ్ సభ్యులు తో పాటు పలు రజక సంఘా కుటుంబాలు, నాయకులు వైసిపి పార్టీని వీడి టిడిపి పార్టీ లో చేరారు. వీరిని పెద్ద శంఖర్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పార్టీ కదువాలు కప్పి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులే పార్టీలో చేరామని ఈ సందర్భంగా వారు తెలిపారు. తులసి దేవి, తులసి సూరిబాబు, మాగపాటి రాంబాబు, మర్రిచర్ల రాఘవ, దేవవరపు వెంకటేశ్వరరావు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో నూకతాటి ఈశ్వరుడు, పెంటకోట శ్రీధర్, జిగటాపు సూరిబాబు, మైరాల కనకారావు, తదితరులు పాల్గొన్నారు..




## వెల్మకన్నె అంగన్వాడి లో ఘనంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం

**చిన్నారుల ప్రతిభను ప్రోత్సహించుటకు గ్రాడ్యుయేషన్ డే దోహదపడుతుంది**

**మెదక్ జిల్లా కౌడిపల్లి వజ్ర భారతి ను ఏప్రిల్ 25 రిపోర్టర్( పోతరాజుబిక్షపతి):** మెదక్ జిల్లా




కౌడిపల్లి మండలం పరిధిలోని వెల్మకన్నే గ్రామంలో శనివారం నాడు అంగన్వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లల తో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెల్మకన్న మాజీ వైస్ ఎంపీపీ బొడ్ల నవీన్ గుప్తా, అంగన్వాడి టీచర్ అఖిల వీరు ఇరువురు మాట్లాడుతూ... ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలతో వాళ్లు నేర్చుకున్న కృత్యాలను ప్రదర్శించడం జరిగిందని అన్నారు. పిల్లలకు గ్రాండ్యుయేషన్ డే సందర్భంగా గ్రామీణ ప్రాంత ప్రజలు తమ తమ అంగన్వాడి కేంద్రాలలో చేర్పించి పౌష్టిక ఆహారం తో పాటు అక్షరాలను బోధించి చిన్ననాటి నుండి విజ్ఞానవంతులుగా తీర్చి దిదడం కోసం అంగన్వాడి సెంటర్లు దోహదపడతాయి అన్నారు, అంగన్వాడీలో చదువుకొని మంచి పౌష్టిక ఆహారాన్ని అందుకొని టీచర్ చెప్పినటువంటి పాఠాలను ఆటల పాటలతో శ్రద్ధగా విని సంతోషంగా అంగన్వాడి స్కూల్లో చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థుల ప్రతిభను వెలికి తీసి చిన్నారులను ప్రోత్సహిస్తూ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి విద్యార్థులకు గొప్ప స్ఫూర్తిని ఇవ్వడం కోసం అంగన్వాడి ద్వారా కార్యక్రమాన్ని అంగన్వాడి సెంటర్లో, పిల్లలకు ఆటలు డాన్స్ ప్రోగ్రామ్స్ చేయడం జరిగింది, గ్రాడ్యుయేషన్ డే లో భాగంగా అంగన్వాడి పిల్లలకి పెన్సిల్ ఎరేజర్ షార్ప్నర్ నోట్ బుక్ క్రాయన్స్ ను పంపిణి చేసినటువంటి వెల్మకన్నా మాజీ వైస్ ఎంపిపి బొడ్ల నవీన్ గుప్తా పిల్లలకు బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అఖిలతో పాటు అంగన్వాడి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో రమణారెడ్డి.. గుడిపల్లి తాసిల్దార్



**నల్గొండ జిల్లా వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 25 జిల్లా స్టాఫ్ రిపోర్టర్):** నల్గొండ జిల్లా గుడిపల్లీ మండల కేంద్రంలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని అకస్మాత్తుగా ఆర్ డి ఓ, మండల తహసిల్దార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి. మాట్లాడుతూ వర్షాలు పడే సూచన ఉన్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వడ్ల కొనుగోలు కేంద్ర నిర్వాహకులు చూడాలని సూచించారు, వడ్లు కొనుగోలు తూకంలో ఔకత్వకలు జరగకుండా రైతులకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్ర సిబ్బందిని ఆదేశించడం జరిగింది, వడ్ల కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తూకంలో ఎవరైనా అవుకతోకలకు పాల్పడితే కఠినంగా శిక్షించబడతారు అన్నారు, ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండల తహశీల్దార్ స్థానిక సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## బాసర అమ్మవారి సన్నిధిలో మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు

**బాసర వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 25 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా బాసర పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు.వీరికి ముందుగా ఆలయ అర్చక వైదిక బృందం ఘనంగా స్వాగతం పలికారు అనంతరం అమ్మవారి హారతి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు.వీరి వెంట జిల్లా పీసీసీ ఉపాధ్యక్షులు మమ్మాయి రమేష్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నాగరాజు,మల్కాజ్గిరి జిల్లా కార్పొరేటర్ లు తదితరులు పాల్గొన్నారు.




# నర్సాపూర్ పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన ఇంచార్జ్ మినిస్టర్

**గడ్డం వివేక్ వెంకటస్వామి :** మెదక్ జిల్లా నర్సాపూర్ వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 25 రిపోర్టర్ (బి.మహేందర్): నర్సాపూర్ నియోజకవర్గంలో జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి నీ జిల్లా కలెక్టర్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఘన స్వాగతం పలికారు, ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ వాసవి మాత కనక పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో మంత్రివర్యులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని 5, 6వ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. తదుపరి నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నగర అభివృద్ధి పథకం కింద రూ.15 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర మంత్రి డా.వివేక్ వెంకట్ స్వామి శంకుస్థాపన చేశారు. అలాగే నర్సాపూర్ మండలం నారాయణపూర్ గ్రామంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "బడిబాట" కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇక నర్సాపూర్



లోని శ్రీ సాయి కృష్ణా గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో మెదక్ జిల్లా కలెక్టర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసినీ రెడ్డి. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు సమరోత్సాహంతో పని చేయాలి: నీలం మధు ముదిరాజ్

**సిద్దిపేట క్యాంపు ఆఫీస్ లో కాంగ్రెస్ సన్నాహక సమావేశం.. పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నీల మధు**

**సిద్దిపేట జిల్లా వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్25 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించి, జిల్లాలోని అన్ని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో జయకేతనం ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని, ఎన్నికల వ్యూహంపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంటీల అమలు తీరును క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. గత పదేళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగిస్తూ, నేడు ఇందిరమ్మ రాజ్యం పేదవాడి ఇంటికి సంక్షేమం అభివృద్ధి జరిగేట్లుగా పాలన కొనసాగిస్తున్నామన్నారు. రుణమాఫీ మొదలుకొని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి వంటి పథకాలు ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకాన్ని పెంచాయని ఇదే ఉత్సాహంతో ఎన్నికల బరిలోకి దిగాలని ఆయన స్పష్టం





చేశారు.ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న సిద్దిపేటలో మళ్ళీ పార్టీ జెండాను రెపరెపలాడించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని ఆయన గుర్తు చేశారు. కార్యకర్తలే పార్టీకి అసలైన పట్టుకొమ్మలని, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్న ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల్లో గెలుపు ద్వారానే గ్రామీణ స్థాయి వరకు అభివృద్ధిని మరింత వేగవంతం చేయవచ్చని, అందుకే ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో గ్రూపు విభేదాలకు తావు లేకుండా, అందరూ ఒకే తాటిపై నడవాలని నీలం మధు పిలుపునిచ్చారు. అభ్యర్థుల ఎంపికలో కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యత ఉంటుందని, పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేసేలా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరాలని, మెదక్ పార్లమెంట్ పరిధిలో క్లీన్ స్వీప్ చేయడమే మన లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు, అనంతరం సిద్ధిపేట టౌన్ లోని శ్రీ పెద్దమ్మ దేవాలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించి దర్శించుకోవడం జరిగింది, అలాగే స్థానిక కాంగ్రెస్ నాయకులు చెంది శ్రీనివాస్ మరియు ఇబ్రహీం షా గారి నివాసాలలో తేనేటి విందులో పాల్గొన్నాను.. ఈ కార్యక్రమాలలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు భూధం లక్ష్మీ, మండల అధ్యక్షులు బిక్షపతి, బ్రహ్మ రామచందర్, కౌన్సిలర్స్ ఎల్లమ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు నారాయణ, కలియుద్దీన్, దాస్ అంజన్న, మార్క్ సతీష్ గౌడ్, పెద్దన ఆలయ గౌరవ అధ్యక్షులు చింతమడక రాజయ్య, గుడి చైర్మన్ నాయిని శేఖర్,నిర్వాహకులు గడిల శ్రీనివాస్,సత్య నారాయణ,గుర్రాల శ్రీహరి, చాంది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం తర్వాత కోలుకుంటున్నఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని పరామర్శించిన హరీష్ రావు

**పటాన్చెరు నియోజకవర్గం వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 25 రిపోర్టర్:(జింక గణేష్):** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఉన్న తన కార్యాలయంలో జరిగిన చిన్న ప్రమాదంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జారి పడడంతో స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటన తెలిసిన వెంటనే ఆయనను సమీప ఆసుపత్రికి తరలించి వైద్యులు పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించారు. కొన్ని గంటల వైద్య పర్యవేక్షణ తర్వాత ఆయన ఆరోగ్యం స్థిరంగా ఉండటంతో డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం మెరుగ్గా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

**హరీశ్ రావు పరామర్శ ఆరోగ్యంపై విచారణ**

ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, డిప్యూటీ



ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మహిపాల్ రెడ్డి నివాసానికి వెళ్లి వ్యక్తిగతంగా పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేతల సమక్షంలో పరామర్శ కార్యక్రమం ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, చింత ప్రభాకర్, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, స్థానిక నాయకులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. వారు మహిపాల్ రెడ్డి త్వరగా కోలుకుని ప్రజాసేవలో మళ్లీ చురుకుగా పాల్గొనాలని కోరుకున్నారు. అభిమానులు, కార్యకర్తల్లో ఆందోళన ఇప్పుడు ఉపశమనం ఈ ఘటనతో మొదట్లో అభిమానులు, కార్యకర్తల్లో కొంత ఆందోళన నెలకొన్నప్పటికీ, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం బాగుందని సమాచారం రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. త్వరలోనే ఆయన మామూలు కార్యకలాపాలకు తిరిగి చేరుతారని పార్టీ వర్గాలు తెలిపాయి.

## లేబర్ కోడ్స్ రద్దుకై పోరాటాన్ని ఉధృతం చేయండి

**140 వ మే డే పిలుపునిచ్చిన ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి హరిత**

**భైంసా వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 25 జిల్లా స్టాఫ్ రిపోర్టర్::** నిర్మల్ జిల్లా భైంసా మండలం వానల్ పాడ్ లో జరిగిన కార్యక్రమంలో చికాగో అమరవీరుల,మేడే స్ఫూర్తి తో కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం అని భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.హరిత పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆమె మే డే పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐరోపాలో జరిగిన పారిశ్రామిక విప్లవం నుండి ఆధునిక కార్మిక వర్గం ఉద్భవించిందని కొత్త యాంత్రికరణ విష్కరణలతో పోటీ పడలేక పనిగంటలను తగ్గించాలని కార్మిక వర్గం పోరాడిందని మే ఒకటి 1886న అమెరికాలోని చికాగో లో 8 గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ కార్మికులు నిరసనలు,ఆందోళనలు చేపట్టారని,పెట్టుబడిదారి వర్గం ఈ శాంతియుత ప్రదర్శనలపై కాల్పులు జరిపిందని, కార్మికులు తూటాలకు బలయ్యారని తిరుగుబాటు నాయకులను ఉరితీసారని కేసులు పెట్టి తీవ్ర అణిచివేతకు పాల్పడి జైలు శిక్షలు విధించారనీ,ఈ కార్మికుల బలిదానాల రక్త దర్పణులతో మే డే



చరిత్ర లో నిలిచిపోయిందని అన్నారు.కార్పొరేట్ పెట్టుబడి దారులకు కార్మికుల రక్తాన్ని ధరబోసే చట్టాలను కేంద్రం చేస్తూ,కార్మికులను బానిసలుగా మారుస్తున్నదని, లేబర్ కోడ్స్ రద్దుకై పోరాటాన్ని ఉధృతం చేయండి అనే పిలుపుతో 140 వ మేడే విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, నరేందర్,భారతి,లక్ష్మి, శ్యామల,వనిత తదితరులు పాల్గొన్నారు.



# గబ్బర్ సింగ్ హిట్ కావడానికి అమ్మవారి ఆశీస్సులే కారణం

### అమ్మవారి ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతా

### బాసర అమ్మవారిని దర్శించుకున్న తెలుగు సినీ దర్శకులు హరీష్ శంకర్

**బాసర వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 25 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రముఖ తెలుగు దర్శకుడు సినీ డైరెక్టర్ హరీష్ శంకర్ ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను చెల్లించుకున్నారు.ముందుగా ఆలయ అర్చకులు,అధికారులు డైరెక్టర్ కు ఘనంగా స్వాగతంపలికారు.అనంతరం ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాఠక్ ఆయనకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వాదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గబ్బర్ సింగ్, ఉస్తాద్ భగత్ సింగ్,మిస్టర్ బచ్చన్,మిరపకాయ వంటి సినిమాలు విజయవంతం కావడానికి అమ్మవారి ఆశీస్సులే అని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా కొండగట్టు అంజన్న స్వామి ఆలయ అభివృద్ధి జరిగేందుకు కృషి చేస్తున్నారని అలానే శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం వారిని కూడా ఇక్కడికి తీసుకువచ్చి తన వంతుగా ఆలయ అభివృద్ధికి తోడ్పడే విధంగా చర్యలు చేపడతానన్నారు.వీరి వెంట ఆలయ ఏఈఓ గంగా శ్రీనివాస్,ఇన్స్పెక్టర్ సాయిలు,సిసి పర్యవేక్షకులు సాయి,అర్చకులు పవన్ దీక్షిత్ బాసర్కర్ హరీష్,వేద పండితులు సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో యువజన కాంగ్రెస్ కీలక సమావేశం



**సంగారెడ్డి జిల్లా వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 25 (డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లాలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ సమావేశం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సమావేశంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులతో పాటు పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.సమావేశంలో ముఖ్యంగా పార్టీ బలోపేతంపై దృష్టి సారించారు. గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయివరకు యూత్ కాంగ్రెస్ కమిటీలను మరింత చురుకుగా మార్చాలని నాయకులు నిర్ణయించారు. ప్రతి బూత్ స్థాయిలో యువతను చేర్చుకుని పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని యూత్ కాంగ్రెస్ ప్రత్యేక వ్యూహాన్ని సిద్ధం చేసింది. యువతే పార్టీకి ప్రధాన బలం అన్న నమ్మకంతో, ప్రతి నియోజకవర్గంలో యువ నాయకత్వాన్ని బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ రాజకీయాల్లో యువత కీలక పాత్ర పోషించాలని, రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరచడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి ప్రజలతో మమేకమై పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం ద్వారా యూత్ కాంగ్రెస్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. రాబోయే ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించి పార్టీని బలోపేతం చేస్తుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు పటాన్చెరు నియోజకవర్గం అసెంబ్లీ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆష్ట లో టీబీ ముక్త్ అభియాన్ శిబిరం

### ఎండలు తీవ్రంగా ఉన్నాయి ఆరోగ్యం కాపాడుకోండి

### ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన వైద్య బృందం





**ముధోల్ వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 25 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని ఆష్ట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో 99 రోజుల టీబి ముక్త్ అభియాన్ లో భాగంగా ఎక్రే ద్వారా రోగులకు పరీక్షలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఛాతి,ఎక్స్ రే తదితర పరీక్షలను నిర్వహించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా రోగులకు చికిత్సలను చేశారు. రోజురోజు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంవల్ల ప్రజలు బయ టకు వెళ్లకూడదని,అత్యవసరాలు మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు.ఏమైనా జ్వరాలు విరోచ నాలు కలిగితే వైద్యులను సంప్రదిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్,ఉప సర్పంచ్ సావిత్రి, మాజీ ఎంపీటీసీ సునీత,టీబీ సూపర్వైజర్ లాలయ్య,ఎక్స్ రే టెక్నీషియన్ ముఖీద్, సెక్రటరీ గంగాధర్, ఆశవర్కర్లు లలిత, లక్ష్మితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గోవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు

### సిజిఆర్ కార్యాలయం ప్రజల సమస్యల పరిష్కార కేంద్రం

### 24 గంటలు ప్రజల సేవలోనే

### వ్యక్తిగత దాడులు సరికాదు

### చిల్లర రాజకీయాలు మానుకోండి



**పటాన్చెరు నియోజకవర్గం వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 25 రిపోర్టర్ :(జింక గణేష్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల మున్సిపాలిటీ లోని ఇరు పార్టీల మధ్య గోవర్ధన్ రెడ్డి ఫైర్ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలుసీజీర్ కార్యాలయం ప్రజల సమస్యల పరిష్కార కేంద్రంపఠాన్‌చెరులోని సీజీర్ కార్యాలయం సాధారణ ఆఫీస్ కాదని, ప్రజల సమస్యలు తీర్చే కేంద్రంగా పనిచేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నేత గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఎవరికైనా ఇబ్బంది వచ్చినా ఇక్కడికి వచ్చి సహాయం పొందవచ్చన్నారు.24 గంటలు ప్రజల సేవలోనేపార్టీలకు అతీతంగా ప్రజలకు సహాయం చేయడమే తమ లక్ష్యమని, కార్యాలయం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.వ్యక్తిగత దాడులు సరికాదురాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైన పద్ధతి కాదని గోవర్ధన్ రెడ్డి అన్నారు.పఠాన్‌చెరులో బీఆర్ఎస్‌కే ప్రజల మద్దతురాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, పఠాన్‌చెరులో మాత్రం ప్రజలు బీఆర్ఎస్ నాయకులనే ఎన్నుకున్నారని, ఐదు మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగురుతోందని చెప్పారు.ప్రజల మధ్య ఉంటేనే గెలుపు

గుమ్మడిదల ప్రాంతాన్ని అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు.మా గెలుపు మా సేవ ఫలితంతాము ప్రజల విశ్వాసంతో మళ్లీ మళ్లీ గెలుస్తున్నామని, కాంగ్రెస్ నాయకులు కూడా ఒకసారి గెలిచి చూపించాలని సవాల్ విసిరారు.చిల్లర రాజకీయాలకు బ్రేక్ వేయండిప్రజల సేవలో బిజీగా ఉన్న తమను చిన్నచిన్న రాజకీయాలతో డిస్టర్బ్ చేయవద్దని గోవర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

# ముధోల్ మండలంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

### తడి చెత్త, పొడి చెత్త సేకరణపై అవగాహనా కల్పిస్తున్న సెక్రటరీలు



**ముధోల్ వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 25 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా మండల కేంద్రమైన ముథోల్లోని వివిధ వార్డుల్లో అలాగే మండల పరిది గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపడుతున్నారు.సర్పంచ్ షబానా బేగం ఏజాజుద్దీన్ ఆదేశానుసారం అయా వార్డుల్లోని మురికి కాలువలను శుభ్రంచేసి ఎప్పటికప్పుడు తీసిన మట్టిని తొలగించే వనులు చేపడుతున్నామని పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ తెలిపారు.ముధోల్ మండలంలోని విట్టొలి గ్రామంలో చెత్తాచెదారాన్ని ఇంటింటా తిరుగుతూ సేకరించి వాహనంలో తరలిస్తున్నామని గ్రామ సెక్రెటరీ అనూష పేర్కొన్నారు. ప్రజలు తమవంతు బాధ్యతగా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు. చెత్తను మురుగు కాలువల్లో ప్రజల సహకారంతో పారిశుద్ధ్య పనులను పూర్తి చేయడానికి తమవంతుగా కృషి చేస్తామన్నారు.ఇప్పటికే వార్డుల వారీగా మురుగు కాలువలను శుభ్రం చేసే పనులు చేపట్టడం మురికి కాలువల్లో చెత్త వేయకుండా చెత్త బండిలోనే వేయాలని సూచించారు.ఇటు ఆష్ట గ్రామంలో కూడా ముమ్మరంగా పారిశుధ్య పనులను నిర్వహిస్తున్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందని ఆష్ట గ్రామ సెక్రటరీ గంగాధర్ తెలిపారు.

# దిలావర్‌పూర్‌లో జైన అధిష్ఠాన పీఠాల వెలుగు

### అధిష్టాన పీఠాలను పరిరక్షించాలని అధికారులకు విజ్ఞప్తి

### గతంలోనూ బయటపడ్డ పశ్చిమ చాళుక్యుల శాసనాలు

### చరిత్ర పరిశోధకులు తుమ్మల దేవరావు



**దిలావర్ పూర్ వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 25 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయ పరిసరాల్లో జైన మతానికి చెందిన ఆలయ అధిష్ఠాన పీఠాలు గుర్తించినట్లు ప్రముఖ కవి, చరిత్ర పరిశోధకుడు డా. తుమ్మల దేవరావ్ తెలిపారు.9వ నుండి 12వ శతాబ్దాల మధ్య కాలంలో దిలావర్‌పూర్ ప్రాంతం రాష్ట్రకూట పీరియడ్ మరియు పశ్చిమ చాళుక్యుల కాలం పాలనలో ముఖ్య కేంద్రంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రకూటుల రెండవ కృష్ణుడు వేయించిన శాసనం ఈ గ్రామంలోనే లభ్యమైందని,అదేవిధంగా కళ్యాణి చాళుక్యులకు చెందిన ఆరవ విక్రమాదిత్యుని శాసనాలు కూడా గతంలో ఇక్కడి నుంచే వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు.ఈ ప్రాంతంలో 9వ నుండి 12వ శతాబ్దాల మధ్య బౌద్ధ, జైన మతాలు విశేష ప్రాచుర్యం పొందినట్లు ఇక్కడ లభ్యమవుతున్న శిథిలాలు సూచిస్తున్నాయని ఆయన వివరించారు. జైన మందిరాలు అధికంగా ఉండటంతో ఈ గ్రామాన్ని పూర్వంలో "దిల్వారా" అని పిలిచే వారు అని చెప్పారు. గతంలో ఈ ప్రాంతంలో వర్తమాన మహావీరునికి సంబంధించిన విగ్రహాలు అనేకం బయటపడినట్లు తెలిపారు.జైన సంప్రదాయం ప్రకారం తొలి తీర్థంకరుడు ఆదినాథుడు (వృషభనాథుడు) కాగా, ఆయనకు వృషభం గుర్తుగా ఉండేది.24వ తీర్థంకరుడు వర్తమాన మహావీరునికి సింహం గుర్తుగా ఉంటుంది.దిలావర్‌పూర్‌లో గుర్తించిన రెండు దీర్ఘచతురస్రాకార అధిష్ఠాన పీఠాలపై సున్నితమైన శిల్పకళ కనిపిస్తోందని తెలిపారు.ఈ పీఠాలపై చిన్న స్తంభాలు చెక్కబడి ఉండగా,వాటి మధ్య కవాటాల్లాంటి అందమైన ఆకృతులు, పైభాగంలో తోరణాలు నిర్మించబడ్డాయి.మధ్య భాగంలో ధ్యాన ముద్రలో 24వ తీర్థంకరుడు వర్తమాన మహావీరుని ప్రతిమ చెక్కబడింది.పక్కలలో సింహాలు, యాలి ఆకృతులు శిల్పించబడ్డాయి.ఈ పీఠాలలో ఒకదానిపై కన్నడ భాషలో లఘు శాసనం ఉండేదని,అయితే గుర్తు తెలియని వ్యక్తులు దానిని ధ్వంసం చేసినట్లు తెలిపారు.ఈ అరుదైన జైన అధిష్ఠాన పీఠాలను తక్షణమే సంరక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డా.తుమ్మల దేవరావ్ సంబంధిత శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు.





# వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి అధికారిక గుర్తింపు

### హర్షం వ్యక్తం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకుడు రామ్ చందర్ గుప్తా

### ప్రభుత్వ నిర్ణయానికి స్వాగతం

### వైశ్య సమాజ భావాలకు గౌరవం

**పటాన్చెరు నియోజకవర్గం వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 25 రిపోర్టర్:జింక గణేష్ :** వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల గుమ్మడిదల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కల రామ్ చందర్ గుప్తా హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వైశ్య సమాజానికి మాత్రమే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల ఆధ్యాత్మిక భావాలకు గౌరవం కల్పించేలా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు త్యాగం, ధర్మం, సమానత్వానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ఆమె జయంతిని అధికారికంగా గుర్తించడం ద్వారా ప్రభుత్వం సమాజంలోని ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలకు ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.అలాగే, ఈ నిర్ణయం వల్ల యువతలో సంస్కృతి, సంప్రదాయాల పట్ల మరింత అవగాహన పెరుగుతుందని, సమాజంలో ఐక్యత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి మంచి నిర్ణయాలను ప్రభుత్వం మరింతగా తీసుకోవాలని ఆయన కోరారు.చివరిగా, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని గుమ్మడిదల మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైశ్య సమాజ సభ్యులు హర్షంతో స్వాగతిస్తున్నారని తెలిపారు.

# ఆర్టీసీ చర్చలు సఫలం కార్మికులకు బాలమురళీకృష్ణ శుభాకాంక్షలు



**పటాన్చెరు నియోజకవర్గం వజ్ర భారతీన్యూస్ ఏప్రిల్ 25 రిపోర్టర్ :(జింక గణేష్):** ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం కావడం పట్ల టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమురళి కృష్ణ చిన్నా ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు.కార్మికుల ముఖ్య డిమాండ్లపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఆయన స్వాగతించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, పెండింగ్‌లో ఉన్న 11% పీఆర్సీ ప్రకటించడం వంటి చర్యలు కార్మికులకు ఉపశమనం కలిగిస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మంత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ఇలాగే కార్మిక సంక్షేమం, ప్రజా రవాణా అభివృద్ధికి కట్టుబడి ఉండాలని కోరారు.

Printed, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
Printed at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU